జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 03 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 238 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:12 AM , సూర్యాస్తమయం : 05:53 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జేఈఈ మెయిన్ తొలి విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీల్లో 2026 %-% 27 విద్యాసంవత్సరంలో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ జేఈఈ (మెయిన్%-%2026 తొలి విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ

మిగతా1 2లో..

## నేటి నుంచి అన్నీ కాలేజీల నిరవధిక బంద్

విద్యార్థులకు ఫీజు బకాయిలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే అన్ని కాలేజీల బంద్‌కు దిగుతామని తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య అల్టిమేటం జారీ చేసింది. దీంతో నేటి నుంచి తెలంగాణలోని అన్ని ప్రైవేటు కాలేజీలో బంద్ కానున్నాయి. దీపావళికి ముందుగానే

మిగతా 2లో..

# విజేతగా టీమిండియా



భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. దశాబ్దాలుగా అందని ద్రాక్షలా ఊరిస్తూ వస్తోన్న ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకుంది. సొంత ప్రేక్షకుల మధ్య ఆదివారం జరిగిన ఫైనల్లో సౌతాఫ్రికాపై అద్భుత విజయాన్ని అందుకుంది. తద్వారా మహిళల వన్డే ప్రపంచకప్ చాంపియన్స్‌గా ఆవిర్భవించింది. 299 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు ఆలౌటైంది. ఫలితంగా భారత్ 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై అద్భుత విజయాన్ని అందుకుంది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా (98 బంతుల్లో 101బీ 11 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ వృధాగా మిగిలింది. దీప్తి శర్మ 5 వికెట్లతో చెలరేగింది. షఫాలీ వర్మ 2 వికెట్లతో మెరిసింది.

12 లో

- తొలిసారి ప్రపంచకప్‌ను ముద్దాడిన భారత్
- సౌతాఫ్రికాతో ఫైనల్లో టీమిండియా ఘనవిజయం
- 52 పరుగుల తేడాతో గెలుపొందింది భారత్
- వర్మ, శర్మ ఇద్దరూ ఆల్‌రౌండ్ ప్రతిభ

## చంద్రయాన్-3 విజయవంతం

- బాహుబలి రాకెట్ ప్రయోగం సక్సెస్
- మరింత పటిష్టం కానున్న భారత రక్షణవ్యవస్థ
- ఇస్రోను అభినందించిన ప్రధాని, ఉపరాష్ట్రపతి



భారత నౌకాదళానికి దన్నుగా నిలిచే సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. ఇస్రో 4,410 కిలోల బరువైన ఈ ఉపగ్రహాన్ని జియో ట్రాన్స్‌ఫర్ కక్ష్యలో ప్రవేశపెట్టింది. అత్యంత శక్తిమంతమైన, బాహుబలి రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. కౌంట్‌డౌన్ ముగిసిన 24గంటల తర్వాత ఆదివారం సాయంత్రం 5గంటల 26నిమిషాలకు ఎల్వీఎం3-ఎమ్5 రాకెట్ నిప్పులు కక్కుకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. పలు కీలకదశలు పూర్తైన తర్వాత ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో ప్రకటించింది. అనంతరం ఈ ప్రయోగం సక్సెస్ కావడం సంతోషంగా మిగతా 2లో..

## పేదలపై హైడ్రా పేరుతో దౌర్జన్యకాండ..

- హైడ్రా పేరిట అరాచకం సృష్టిస్తున్నారు
- పేదల ఇళ్లు కూర్చున్న రేవంత్ రెడ్డి
- 500 రోజుల్లో మళ్లీ సీఎం కేసీఆర్
- కాంగ్రెస్ పై కేటీఆర్ విమర్శలజడి
- రేవంత్ రెడ్డివి నీచమైన వ్యాఖ్యలు
- భారత సైన్యానికి క్షమాపణలు చెప్పాలి



హైడ్రా పేరిట అరాచకం సృష్టించి పేదల ఇళ్లు కూర్చున్న రేవంత్ రెడ్డి పని ఖతమైందని.. 500 రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. హైడ్రా బాధితులు ఎలాంటి ఆందోళన చెందొద్దని విజ్ఞప్తి చేశారు. న్యాయపరంగా.. ప్రభుత్వపరంగా హైడ్రా బాధితులకు న్యాయం చేస్తామని.. లేకుంటే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం న్యాయం దక్కుతుందని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం హైడ్రా ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ కీలక ప్రసంగం చేశారు. ప్రభుత్వ భూమిలో పేదలను వెళ్లగొట్టి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి మాత్రం అండగా నిలిచారు. మాకు హద్దులు మిగతా 2లో..

## బీఆర్ఎస్ ఆఫీసుపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి

### మణుగూరులో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెచ్చిపోయారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేశాయి. బీఆర్ఎస్ ఆఫీసులోని ఫర్నిచర్ బయటకు తీసుకువచ్చి నిప్పుపెట్టారు. దాంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ ఆఫీసు ఆవరణలో ఉన్న పార్టీ నేతల ఫ్లెక్సీలు, బ్యానర్లు చించివేశి కాంగ్రెస్ కార్యకర్తలు వీరంగం చేశారు. తమ వెంట తెచ్చుకున్న రంగులను బీఆర్ఎస్ పార్టీకి వేసే ప్రయత్నం చేసిన కాంగ్రెస్

మిగతా 2లో..

## మైక్రోసాఫ్ట్‌లో మళ్లీ నియామకాలు

- కొత్త ఉద్యోగాలకు సిద్ధమవుతున్న సంస్థ
- సంస్థ సీఈవో సత్య నాదెళ్ల కీలక ప్రకటన
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పైనే ఫోకస్

గతేడాది వేలాది ఉద్యోగాల కోతలు చేపట్టిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఇప్పుడు మళ్లీ నియామకాలకు సిద్ధమవుతోంది. అయితే ఈసారి నియామక ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలు ఉన్నవారికే పెద్దపీట వేయనున్నట్లు కంపెనీ స్పష్టం

మిగతా 12లో..



## దమ్ము ధైర్యం ఉంటే పథకాన్ని ఆపాలి



- ఉచిత బియ్యంపై బెదిరించడం సిగ్గుచేటు
- కట్ చేస్తామని పేదలకు బెదిరింపులు
- మజ్లిస్‌కు కాంగ్రెస్ పార్టీ లొంగుబాటు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకపోతే ప్రభుత్వ పథకాలు, ఉచిత బియ్యం రద్దవుతాయని ఓటర్లను బెదిరించడం సిగ్గుచేటని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. "ప్రతి కిలో బియ్యానికి కేంద్రం రూ.42 ఖర్చు చేస్తుండగా, రాష్ట్రం రూ.15 మాత్రమే ఇస్తోంది. ఈ పథకం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అమలు అవుతోంది. దమ్ము ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి ఆ పథకాన్ని ఆపివేయాలి," అని సవాలు విసిరారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని కిషన్ రెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతూ, మిగతా 2లో..

## వికారాబాద్‌లో దారుణం..

- వదిన, భార్య, పిల్లల హత్య
- కొడవలితో నరికి చంపిన భర్త
- ఆపై సూసైడ్ చేసుకున్న ఉన్మాది

వికారాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి కుటుంబ సభ్యులను దారుణంగా నరికి చంపింది. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఈ దారుణ హత్యలు చోటు చేసుకున్నాయి. యాదయ్య అనే వ్యక్తి భార్య, వదిన, కొడుకును కొడవలితో

మిగతా 12లో..

## రేవంత్ సర్కార్‌పై హైడ్రా అధికారుల కుట్ర


### ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా చేస్తున్నారు
### మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైడ్రా అధికారులపై కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో

మిగతా 12లో..

## రైతులకు శుభవార్త..!

- పీఎం కిసాన్ నిధి పరిమితి పెంచే యోచన!
- రూ.3000 అదనంగా అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- మొత్తం రూ.9000 ఖాతాలో జమ అయ్యే అవకాశం



కేంద్ర ప్రభుత్వం అందించే రూ.6000 కిసాన్ నిధి పథకం డబ్బుకు బీహార్ ప్రభుత్వం అదనంగా రూ.3000 అందిస్తుందని, మొత్తం రూ.9000 అవుతుందని, ఇది రాష్ట్రంలోని రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీహార్ ఒకప్పుడు ఇతర రాష్ట్రాల నుండి చేపలను దిగుమతి చేసుకునేదని, కానీ, ఇప్పుడు బీహార్ ఇతర రాష్ట్రాలకు చేపలను అమ్ముతోందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇది ఎన్డీఏ ప్రభుత్వ విధానాల ఫలితంగా జరిగిందని అన్నారు. మా ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద చిన్న రైతులకు ఏటా రూ.6,000 అందిస్తుంది. ఇప్పుడు బీహార్ కొత్త ఎన్డీఏ ప్రభుత్వం దీనికి అదనంగా రూ.3,000 పెంచబోతోంది. బీహార్‌లోని పశువుల పెంపకందారుల మిగతా 12లో..

# సంపాదకీయం

## రైతులను ఆదుకోవాలి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, అజారుద్దీన్‌కు మంత్రి పదవి..ఈ రెండే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో ఉన్నాయా అన్న అనుమానం కలుగుతోంది. మెంథా తుఫాన్‌తో రాష్ట్రం విలవిల్లాడినా, వరంగల్ నగరం మునిగి ప్రజలంతా నీటి పాలయినా ఎక్కడా సహాయక చర్యలు సక్రమంగా లేవు. రెండు రోజులపాటు, ఇల్లూ వాకిలి వదిలి వెళ్లిన ప్రజలు ఇంటికి వచ్చే వరకు సర్వం కొట్టుకు పోయింది. అయినా వారి ఇళ్లను శుభ్రం చేసు కోవాలంటే నీరు లేదు. తాగడానికి నీళ్లు లేవు. భోజనం సంతగి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఉన్నదంతా ఊడ్చుకుపోయినా వారిని ఆదుకునేందుకు ఎవ్వరూ కానరాలేదు. గోపాలపురం, భీమారం పరిధిలోని కాలనీ ప్రజల వ్యథ అంతాఇంతా కాదు. ఎపిలో సిఎం చంద్రబాబు, ఆయన మంత్రులు, అధికారులు నిముష నిముషానికి సమీక్షించి ప్రజలకు అండగా నిలిచారు. తుపాన్ తీరం దాటిన తెలలవారే చంద్రబాబు బాధజత ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రులు పర్యటించారు. కానీ ఓరుగల్లులో అలాంటి పరిస్తితి కానరాలేదు. తెలంగాణలో మాత్రం అలాలేదు. మంత్రులు అందరూ జూబ్లీహిల్స్‌లో ఊరేగితే రాష్ట్రంలో పాలన పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏంటని వరంగల్ ముంపు ప్రాంతాలను చూస్తే అర్థం అవుతుంది. మంత్రులు కోరుకుంటే హెలికాప్టర్లు వస్తాయి.. ప్రజలు ఆపదలో ఉంటే మాత్రం రావా అని ప్రజలే నిలదీస్తున్నారు. హనుమకొండ, జులైవాడలో భారీగా కురిసిన వర్షానికి నీట మునిగిన కాలనీలతో పాటు అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ఉదృతిని పరిశీలించేందుకు మంత్రులు ఎవ్వరూ రాకపోవడం వింతే. మొంథా వరద బీభత్సంతో గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు నీటి మునిగి, నగరం జల దిగ్బంధం అయింది. నిత్యావసర వస్తువులు సహా, విలువైన టీవీ, బీరువాలు సైతం నీట మిగిని ఆస్తి నష్టం వాటిల్లింది. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీటమునిగిన ఇళ్లల్లోనే గడిపారు. తుఫాన్ తీవ్రతను ముందస్తుగా గ్రహించి అంచనా వేయడంలో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం లో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. తక్షణమే నీటి మునిగిన ప్రాంతాల్లో ఆస్తి నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది.సమ్మయ్య నగర్ పూర్తిగా నీట మునిగి ప్రజలు సర్వం కోల్పోవడం జరిగింది. ఆవులు, గేదెలు, పశువులు అరుస్తూ వరదల్లో కొట్టుకుపోవడం వాటి యజమానులను కలిచి వేసింది. ఆస్తి నష్టంతో పాటు పశు పక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా వాటిల్లే ప్రమాదం ఉంది. మొంథా తుఫాన్ దూసుకొస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినాముందస్తు చర్యలు తీసుకోవడంల ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సమయంలో ఒక్క జిల్లాకు ఒక్కో మంత్రి ఇంచార్జిగా ఉండి.. వరద ప్రాంత ప్రజలకు రక్షణగా ఉండాలి. ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న వారితో సహా జిల్లాలకు చెందిన మంత్రులు కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. లోతట్టు ప్రాంతాల ప్రజల జీవనం కూడా దుర్భరంగా మారింది. శివనగర్, మైసయ్య నగర్, ఆర్‌ఎస్ నగర్, చింతల్ ప్రాంతాల్లోని అనేక కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. ముఖ్యంగా శివనగర్ మరియు మైసయ్య నగర్లలోని ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు అన్నీ నీటిలో తడిచి ముద్దయ్యాయి. రాత్రంతా నిద్రలేని రాత్రులు గడిపి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. వరద బాధితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు శివనగర్‌లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల్లో బల్దియా పారిశుధ్య కార్మికులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లమీద, డ్రైనేజీ, నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇకపోతే భారీ వర్షాలు, వరదలతో భీభత్సం సృష్టించిన మొంథా తుఫాన్ అన్నదాతల ఆశలపై పిడుగు పాటుగా మారింది. చేతికొచ్చిన పంటలు నేలపాలు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. కేవలం పంటలే కాక, లోతట్టు ప్రాంతాల ప్రజల జీవితాలు కూడా వరదనీటిలో చిక్కుకుపోయాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 17వ డివిజన్‌లోని విలీన గ్రామాల రైతులను తుఫాన్ నిండా ముంచింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తూ పూర్తిగా నేలకొరిగాయి. అలాగే, ఖిలా వరంగల్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. వందల ఎకరాల్లో పండించిన ఆకుకూరలు, కూరగాయల తోటలు ఏకంగా 6 అడుగుల నీటి కింద మునిగిపోయాయి. కోట ప్రాంతంలో రైతులు తమ సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. కళ్ల ముందు పంట నాశనం కావడంతో, వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి సాగు చేసిన పంట వారం రోజుల్లో చేతికి వస్తది అనుకున్న అన్నదాతల ఆశ ఆడియోసలైంది. మొత్తం తుఫాన్‌కు ఆహుతి కావడంతో, ఆపదలో ఉన్న తమను ఆదుకోవాలని, కనీసం పెట్టుబడికైనా సాయం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితి ఇలా ఉంటే శుక్రవారం వరంగల్ పర్యటనకు సిఎం రేవంత్ రెడ్డి వస్తున్నారు. అయితే మంత్రులు ఇటుపై దృష్టి పెట్టి ముందస్తు హెచ్చరికలు చేసివుంటే..ప్రజలను సరుక్షిత ప్రాంతాలకు తరలించివుంటే నస్టం తగ్గించగలిగే వారు. ఇప్పటికైనా ఆపన్నులను ఆదుకోవాలి. సర్వం కోల్పోయిన వారికి వంటసామాన్లు సహా అన్ని కొని ఇవ్వాలి. రైతులను ఆదుకోవాలి.తడిసిన ధన్యం వెంటనే కొనుగోలు చేయాలి.

# చంద్రయాన్-3 విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

ఉందని ఇస్రో ఛైర్మన్ వి నారాయణన్ తెలిపారు. 'సీఎంఎస్-03 ప్రయోగం విజయవంతం కావడం ఆనందంగా ఉంది. ప్రయోగ విజయంలో కీలకపాత్ర పోషించిన శాస్త్రవేత్తలు, సిబ్బందికి అభినందనలు. ఈ ప్రయోగంతో భారత్ మరో ఘనత సాధించింది. శాస్త్రవేత్తలు, సిబ్బంది కృషి వల్లే ఇదంతా సాధ్యమైంది. ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఇస్రో అడుగులు వేస్తోంది' అని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు. భారత భూభాగం నుంచి పంపిన ఉపగ్రహాల్లో ఇదే అతిపెద్దది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఎల్వీఎం3-ఎం5 బాహుబలి రాకెట్ ద్వారా అంతరిక్ష కక్ష్యలోకి భారీ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. వందల మంది పాఠశాల పిల్లలు, స్థానికులు ప్రత్యక్షంగా వీక్షించారు. ఎనిమిది దశల్లో ఈ ప్రయోగం పూర్తైంది. భూఅనువర్తిత బదిలీ కక్ష్య జీటీవోలోకి సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. తొలి రెండు దశల్లో ఇగ్నిషన్ ప్రక్రియ పూర్తిచేశారు. 110 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకున్నాక పలువిడతల్లో సెపరేషన్ ప్రక్రియను నిర్వహించారు. చివరగా 179.800 కిలోమీటర్ల ఎత్తులో సీఎంఎస్-03 ఉపగ్రహం వ్యోమ నౌక నుంచి విడిపోయింది. ఈ క్రమంలో ఇస్రో శాస్త్రవేత్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఒకరినొకరు అభినందించుకున్నారు. హిందూ మహాసముద్రంలో దేశ ప్రయోజనాలను రక్షించుకోవడంతోపాటు వ్యూహాత్మకంగా పైచేయి సాధించే లక్ష్యంతో భారత్ ఈ ప్రయోగం చేపట్టింది. సాగరంలో మోహరించిన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, నేల మీదున్న నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ ఉపగ్రహం తోడ్పాటు అందిస్తుంది. హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న చైనా నౌకాదళం కదలికలను పసిగట్టడానికి ఉపయోగపడుతుంది. 4,410కిలోల బరువున్న సీఎంఎస్-03 మన భూభాగం నుంచి భూఅనువర్తిత బదిలీ కక్ష్యలోకి ప్రయోగించిన ఉపగ్రహాల అన్నింటిలోకి అత్యంత బరువైనదిగా గుర్తింపు పొందనుంది. ఇస్రో తెలిపిన వివరాల ప్రకారం 4,000 కిలోల వరకు బరువును మోసుకెళ్లే సామర్థ్యం కారణంగా శాటిలైట్ లాంచింగ్ వెహికల్‌కు 'బాహుబలి' అని పేరు పెట్టారు. 43.5 మీటర్ల పొడవైన బహుబలి ఆదివారం సాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించారు. ఈ మేరకు ఇస్రో చైర్మన్ నారాయణన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉపగ్రహాన్ని సైనిక నిఘా కోసం కూడా ఉ పయోగించనున్నారు. భారత్ నుంచి స్వదేశీ రాకెట్ ద్వారా జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టిన వాటిలో ఇదే అత్యంత బరువైనది. రెండు ఘన మోటార్లు 'స్ట్రాప్-ఆన్' , ఒక ద్రవ ప్రోపెల్లెంట్ కోర్ దశ , క్రయోజెనిక్ దశ కలిగిన ఈ 3-దశల ప్రయోగ వాహనం 4,000 కిలోల వరకు బరువున్న భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహాలను ప్రయోగించడంలో ఇస్రోకు పూర్తి స్వయం సమృద్ధిని అందిస్తుంది. ఇస్రో శాస్త్రవేత్తలు జియోసింక్రోనస్ ఉపగ్రహ ప్రయోగ వాహనం ఎంకే3 అని కూడా పిలుస్తారు. ఈ ఉపగ్రహం దేశానికి ముఖ్యమైన కమ్యూనికేషన్ సేవలను మరింత మెరుగుపరచనుంది. సముద్ర వాతావరణం, రక్షణ అవసరాలు, మరియు విపత్తు సమాచార వ్యవస్థలకు ఇది కీలకంగా ఉపయోగపడనుంది. ఇస్రో అధికారులు శనివారం సాయంత్రం నుంచే కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రాకెట్‌లో హైడ్రోజన్, హీలియం వంటి ఇంధన పదార్థాలను నింపే పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఇస్రో ఛైర్మన్ ఎస్. నారాయణన్ మరియు షార్ డైరెక్టర్ వి.ఎస్. పద్మకుమార్ స్వయంగా ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. ప్రముఖ సంప్రదాయం ప్రకారం, శాస్త్రవేత్తలు తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణన్ మాట్లాడుతూ, "అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ ప్రయోగం భారత అంతరిక్ష రంగానికి మరో మైలురాయిగా నిలుస్తుంది" అని తెలిపారు. ఎల్‌వీఎం%-%3 రాకెట్ పొడవు 43.5 మీటర్లు, బరువు 642 టన్నులు. ఇది ఇస్రోలో అత్యంత శక్తివంతమైన రాకెట్‌లలో ఒకటి. ప్రయోగం మొదలైన వెంటనే రెండు ఎస్%-%200 బూస్టర్లు మండుతాయి. తర్వాత ఎల్%-%110 దశ మరియు చివరగా క్రయోజెనిక్ దశలో రాకెట్ అంతరిక్ష కక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెడుతుంది. మొత్తం ప్రక్రియకు సుమారు 16 నిమిషాల సమయం పడుతుంది. సీఎంఎస్%-%03 ఉపగ్రహం టెలికమ్యూనికేషన్, ప్రసార సేవలు, మరియు నావిగేషన్ వ్యవస్థల్లో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రయోగం విజయవంతమైతే, చంద్రయాన్, ఆదిత్య ఎల్1 తర్వాత భారత అంతరిక్ష సాంకేతికతకు మరో గర్వకారణంగా నిలుస్తుంది. భారత అంతరిక్ష శాస్త్రవేత్తల కృషికి ఇది మరో గొప్ప మైలురాయిగా నిలుస్తుందని నిపుణులు పేర్కొన్నారు. ఈ విజయంపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "మన అంతరిక్ష రంగం దేశానికి గర్వకారణంగా నిలుస్తోంది. అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎమ్ఎస్-03ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రోకు అభినందనలు. మన శాస్త్రవేత్తల కృషితో మన అంతరిక్ష రంగం శ్రేష్ఠతకు, ఆవిష్కరణలకు మారుపేరుగా నిలిచింది.

# బీఆర్ఎస్ ఆఫీసుపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తలను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అది ప్రభుత్వ స్థలం అని, బీఆర్ఎస్ హయాంలో కబ్జా చేసి పార్టీ ఆఫీసు కట్టుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. ఫెక్సీలు, ఫర్నిచర్ కు నిప్పుపెట్టడంతో చుట్టుపక్కల ఇండ్లలో షార్ట్ సర్క్యూట్ అయినట్లు సమాచారం. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు యత్నిస్తున్నారు.ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా దాడులకు పాల్పడుతుందని బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి ఆరోపించారు. ఎర్రగడ్డ డివిజన్ శాస్త్రీ నగర్ లో నిరుద్యోగ జేపీసీ నేతలపై దాడి హేయమైన చర్య. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణమైన ఆ నిరుద్యోగ యువతపైనే దాడి చేయడం కాంగ్రెస్ నీచ రాజకీయాలకు నిదర్శనం అన్నారు.మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంపై పక్కా ప్రణాళిక తోనే, ప్రభుత్వ పెద్దల అండతోనే ఈ దాడి జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకత్వానికి ఈ దాడి అద్దం పడుతుంది. భద్రాద్రి రాముడున్న కొత్తగూడెం ను కాంగ్రెస్ రాజ్యం రావణ కష్టంగా మారుస్తుందని రాకేష్ రెడ్డి విమర్శించారు. ఆ సమయంలో కార్యాలయంలో కార్యకర్తలు ఉ ంటే హత్య చేసేవారే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతను బొంకి, బొర్లించి ఎన్నికలు అయిపోగానే బోల్తా కొట్టారు. ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ ఇలా నోటికొచ్చిన హామీ ఇచ్చి 2 ఏళ్లు గడుస్తున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. మావల్ల మీకు ఉద్యోగాలు వచ్చాయి. మరి, మా ఉద్యోగాల సంగతి ఏంటని ప్రశ్నిస్తే, ఇన్నాళ్లు అక్రమ కేసులు పెట్టారు. ఇప్పుడు ఏకంగా భౌతిక దాడులకే తెగబడుతున్నారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రతీకార పాలన, పైశాచిక పాలన అన్నారు. 2 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ సాధించింది ఏమి లేక, అక్రమ కేసులు, బెదిరింపులు, దాడులనే నమ్ముకున్నారు. ఆఖరికి అభ్యర్థి సైతం బాధ్యత మరిచి ఉరికించి కొడతాం. రోడ్ల మీద తిరగనీయం అని బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అన్నం పెట్టినోళ్ళకు సున్నం పెట్టడం వెన్నతో పెట్టిన విద్య. నాడు మార్పు పేరుతో మీ గెలుపు కృషి చేసిన చేతులకే నేడు మీరు సంకెళ్ళు వేస్తున్నారు. రేపు అవే గొంతులు ఏకమై మీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తాయన్నారు. అభివృద్ధి చేయలేకనే ఈ అసహనం. అరాచకాలతో, దాడులతో, హింసతో అధికారాన్ని కొనసాగించలేరు. జూబ్లిహిల్స్ దెబ్బతోనే మీ పతనం ఖాయం. ఈ రోజు మీరు దాడి చేసిన ఆ నిరుద్యోగ యువతే జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ ను బొందపెట్టి విజయోత్సవ ర్యాలీ చేస్తారని హెచ్చరించారు.

# జేఈఈ మెయిన్ తొలి విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

(ఎన్‌టీఏ) ప్రారంభించింది. నవంబర్ 27, 2025వ తేదీ వరకు రిజిస్ట్రేషన్, అప్లికేషన్ ఫీజు చెల్లింపు ప్రక్రియ కొనసాగుతుంది. ఇక జేఈఈ మెయిన్ మొదటి సెషన్ పరీక్షలు వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 మధ్య నిర్వహించనున్నట్లు ఇప్పటికే ఎన్టీయే వెల్లడించింది. ఆయా తేదీల్లో ఈ పరీక్షలు ఉ దయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో బీఈ, బీటెక్, బీఆర్క్, బీప్లానింగ్ కోర్సుల్లో అడ్మిషన్లకు జేఈఈ మెయిన్ పరీక్షలో సాధించే పర్సంటైల్ చాలా కీలకం. ఈ క్రమంలోనే ఎన్టీయే జేఈఈ మెయిన్ పరీక్షను ఏటా 2 సేషన్లలో నిర్వహిస్తుంది. ఈ పరీక్షలకు హాజరు కావాలనుకున్న విద్యార్థులు 2024, 2025లో 12వ తరగతి/తత్సమాన పరీక్షలో ఉ త్తీర్ణులై ఉండాలి. అలాగే అభ్యర్థులకు ఎలాంటి వయోపరిమితి ఉండదు. ఆసక్తి కలిగిన వారు నవంబర్ 27న రాత్రి 9 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అదేరోజు రాత్రి 11:50 గంటల్లోగా ఆన్‌లైన్ ఫీజు చెల్లింపులకు అవకాశం ఉంటుంది. ఏయే నగరాల్లో పరీక్ష కేంద్రాలు కేటాయించేదీ జనవరి మొదటి వారంలో ప్రకటించనున్నారు. పరీక్షకు వారం ముందు అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాలు ఫిబ్రవరి 12న విడుదలకానున్నాయి. ఎన్ఐటీల్లో బీటెక్/ బీఆర్క్ సీట్ల భర్తీకి, జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత పొందేందుకు నిర్వహించనున్న జేఈఈ మెయిన్ - 2026 ఈసారి విద్యార్థులకు మరింత చేరువ కానుంది. పరీక్ష నిర్వహించే పట్టణాలు, నగరాల సంఖ్య భారీగా పెంచారు. ఏపీలో 8, తెలంగాణలో 3 పట్టణాలను అదనంగా చేర్చారు. దాదాపు 14 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా. ఆ సంఖ్యను మరింత పెంచాలని భావిస్తున్న జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ఈసారి మరిన్ని ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంస్థ పూర్తి సమాచారంతో ఇన్ఫర్మేషన్ బులిటెన్‌ను వెబ్ సైట్‌లో ఉంచింది. ఈ సారి వర్చువల్ కాలిక్యులేటర్‌ను వినియోగించుకోవచ్చు. అది కంప్యూటర్‌పైనే ఉంటుంది. దీని వలన అభ్యర్థులకు సమయం ఆదా అవుతుందని జేఈఈ నిపుణుడు, శ్రీచైతన్య విద్యాసంస్థల ఐఐటీ జాతీయ సమన్వయకర్త ఉమాశంకర్ పేర్కొన్నారు. అంతే కాకుండా కంప్యూటర్‌పై కనిపించే ప్రశ్నపత్రం ఫాంట్ సైజు, ఆయా చిత్రాలను పెంచుకొని చదువుకునేందుకు, చూసుకునేందుకు అవకాశం ఇస్తున్నారని చెప్పారు.

# నేటి నుంచి అన్నీ కాలేజీల నిరవధిక బంద్

మొదటిపేజీ తరువాయి..

రూ.1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి కేవలం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేశారని తెలిపింది. నెల 6న లక్షన్నర మందితో హైదరాబాద్‌లో సభ నిర్వహిస్తామని కూడా చెప్పింది. దసరాకు ముందు రూ.1200 కోట్లు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. కేవలం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేశాయని తెలిపింది. అయితే దీనిపై ప్రభుత్వం ఇవాళ ఏ మేరకు నిర్ణయం తీసుకుంటుందో తెలియాల్సి ఉంది .

ఇక ఉన్నత విద్యాసంస్థల చైర్మన్ రమేష్ బాబు మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరవధిక బంద్ అన్ని కాలేజీలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రధానంగా ప్రైవేట్ కాలేజీలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. బంద్ సమయంలో జరిగే ఎగ్జామ్స్ వాయిదా వేయాలని యాజమాన్యాలను కోరుతున్నామన్నారు. అయితే కాలేజీలకు డబ్బు ఇవ్వాలని ప్రభుత్వానికి ఉ ందా? లేదా? అని కూడా ఆయన ప్రశ్నించారు

# పేదలపై హైడ్రా పేరుతో దౌర్జన్యకాండ..

మొదటిపేజీ తరువాయి..

చూపించడం లేదు.. హద్దులు విషయంలో ఇబ్బందులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. కాంగ్రెస్‌లో చేరితే ఒక న్యాయం.. ఇతరులకు మరో న్యాయం ఉంటుందా?' అని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. 'మూసీ నదిలో అడ్డంగా కట్టిన బిల్డింగ్‌ను కూడా ఇప్పటి వరకు ఆపలేదు.. ఆ ధైర్యం హైడ్రాకు ఉందా?' అని నిలదీశారు.'పెద్ద బిల్డర్లు కడితే వారికి సహకరించి.. తానా తందానా ఆడతారు. మూసీకి అడ్డంగా ఆకాశమంత పెద్దగా కడితే కూడా వారికి కనిపించదు. మంత్రులు, పెద్ద పెద్ద నాయకులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.. కానీ పేదలపైకి బుల్డోజర్లు పంపిస్తారు. అందుకే మేం హైడ్రాను వ్యతిరేకించేది' అని మాజీ మంత్రి కేటీఆర్ వివరించారు. 'బుల్డోజర్ నా శరీరంపై నుంచి వెళ్లాలని యూపీలో రాహుల్ గాంధీ మాట్లాడారు.అదే తెలంగాణలో బుల్డోజర్ ఇళ్లను కూలగొడుతుంటే రాహుల్ గాంధీ ఏం చేస్తున్నారు' అని కేటీఆర్ ప్రశ్నించారు.

ఇది తప్పు అని.. రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ ఎందుకు చెప్పట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. 'కొండాపూర్‌లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న కొందరికి ప్లాట్లు ఇచ్చారు. వారిని కూడా హైడ్రా వెళ్లగొట్టింది. హైడ్రా చేసేది న్యాయమే అయితే.. అర్ధరాత్రి ఎందుకు వస్తున్నట్లు? నోటీసులు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఏంటి ఇబ్బంది? పేపర్లు చూడటానికి ఏం ఇబ్బంది ఉంది? ఇదే రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూలగొట్టడం తప్పు అని మాట్లాడారు. తప్పు జరిగితే రెగ్యులరైజ్ చేయండని చెప్పింది కూడా రేవంత్ రెడ్డే' అని మాజీ మంత్రి కేటీఆర్ వివరించారు.'ఆర్మీ కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. తెలియక తప్పు జరిగితే సరిదిద్దాలని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు కూలగొడుతున్నారు?' అని రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పుడు అదే రేవంత్ రెడ్డి పేదల ఇళ్లను కూలగొడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న నమ్మకం తమకు లేదని స్పష్టం చేశారు.

# దమ్ము ధైర్యం ఉంటే పథకాన్ని ఆపాలి

మొదటిపేజీ తరువాయి..

ఓట్ల కోసం మజ్లిస్ కు లొంగిపోతోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. మెహదీపట్నం, ఎర్రగడ్డ ప్రాంతాలలో శ్మశానవాటికల కోసం విలువైన ప్రభుత్వ రక్షణ స్థలాలను మజ్లిస్ ఒత్తిడితో కేటాయించిన కాంగ్రెస్, ఆలయాలకు స్థలం ఇచ్చేందుకు మాత్రం నిరాకరిస్తోందని విమర్శించారు. ఇది కాంగ్రెస్ విభజన రాజకీయాలకు నిదర్శనం అన్నారు. జాతీయ స్థాయిలో కూడా, కేవలం మజ్లిస్‌ను సంతృప్తి పరచడానికి సోనియా గాంధీ రాహుల్ గాంధీ మాజీ క్రికెటర్ అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని చూస్తున్నారని, ఇది ప్రజల సంక్షేమాన్ని విస్మరించటమే అని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ ఒకే నాణెం రెండు ముఖాలుగా వ్యవహరిస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ నియోజకవర్గం లో రోడ్లు గుంతలమయం కావడం, మురికివాడలు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలు



లేకపోవడం వంటి సమస్యలు పాలకుల నిర్లక్ష్యాన్ని చూపుతున్నాయని అన్నారు. "ఓట్ల కోసం అడగడానికి ముందు రేవంత్ రెడ్డి కేసీఆర్ గుంతల రోడ్లపై రెండు కిలోమీటర్లు నడవాలి," అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను సింగపూర్ లా మారుస్తానని కేసీఆర్ చెప్పి ప్రజలను మోసం చేసి ఫామ్‌హౌస్‌లో గడిపారని విమర్శించారు. భారత సైన్యంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ, గతంలో కేసీఆర్ సైతం సైనికులను కించపరిచేలా మాట్లాడటం వారి సైనిక వ్యతిరేక మనస్తత్వాన్ని చూపిస్తుందని విమర్శించారు.

రేవంత్ రెడ్డి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలో బీఆర్ఎస్ వైఫల్యాలు, కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు తెలియజేయడానికి బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా మహా పాదయాత్రలు నిర్వహిస్తుందని ప్రకటించారు. జూబ్లీహిల్స్‌ను మజ్లిస్ ప్రభావం నుంచి రక్షించి, అభివృద్ధి సాధించడానికి బీజేపీని గెలిపించాలని ఓటర్లకు కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE, GREATER MUMBAI REGION MUMBAI**
Dharmadaya Ayukta Bhavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.

**PUBLIC NOTICE**

Change Report No. **ACC/ V/ 1216/ 2024**
Under Section 22 of the Maharashtra Public Trusts Act, 1950
In the matter of **"Muniwar Abad Charitable Trust" bearing P.T.R. No. E-4857 (M)**
Filed by **Mr. Ahmed Akbarali Sundrani**

To,
All concerned having interest -

WHEREAS the above Reporting Trustee of the above trust has filed Change Report, under Section 22 of the said Maharashtra Public Trust Act, 1950 for bringing the below described property on the record of the above named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner- V Greater Mumbai Region, Mumbai, viz.

Whether the property is the property of the Trust and could it be registered in the trust's name?

**DESCRIPTION OF THE PROPERTY:**
**Immovable property**

Addition to fixed assets as the Trust purchased the land at Hyderabad Plot of Land admeasuring Acre 0-07 gunta (847 sq. yards) comprising of Survey No. 74 of Upperpally Village, Rajendranagar Mandal, Ranga District, Hyderabad, Andhra Pradesh (now Telangana) purchased from Shri. S. Mallesh & 2 Ors. for consideration of Rs. 1,08,67,500/-

This is to call upon you to submit your objection, if any, in the matter before the Ld. Assistant Charity Commissioner-V, Greater Mumbai Region, Mumbai, at the above address within 30 days from the date of publication of this notice. If no objection is received within the stipulated time then further Inquiry would be completed. Necessary Orders will be passed.

Given under my hand and Seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai Region, Mumbai.

This **26th** day of the month of **August, 2025.**

Seal

**Sd/-**
**Superintendent - J,**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai.**

# ఆకలి తీర్చాలి, అభ్యాసం నిలబెట్టాలి

**బజార్ హత్నూర్, నవంబర్ 2(ప్రజాజ్యోతి) :** జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అవసరం, అమలు, ఆర్థిక మార్గాలు పాఠశాల దాటి కళాశాలకు మధ్యాహ్న భోజనం ఎప్పుడు వస్తుంది?భారతదేశంలో మధ్యాహ్న భోజన పథకం అనేది విద్యార్థుల పోషకాహారం, హాజరు, ఫలితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఇది చట్టబద్ధ హక్కుగా అమలవుతుండగా, తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా 9 నుంచి 10వ తరగతులకూ విస్తరించింది.అయితే ఇంటర్మీడియట్ దశ (11-12 తరగతులు) లో విద్యార్థులు ఈ సౌకర్యానికి దూరమవుతున్నారు. ఇదే దశలో అధిక డ్రాప్అవుట్‌లు, పోషకాహార లోపాలు కనిపిస్తుండటం ఆందోళన కర విషయం.

**ఇంటర్ దశలో ప్రత్యేక సవాళ్లు :** పోషకాహార లోపం : %శ్రీఓకఐ%-5 సర్వే ప్రకారం 15-19 ఏళ్ల అమ్మాయిలలో 60% మరియు అబ్బాయిలలో 30% రక్తహీనతతో బాధపడుతున్నారు.

ఆర్థిక ఇబ్బందులు: బడుగు బలహీన దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద గ్రామీణ అణగారిన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా చదువుతున్నారు. హాజరు సమస్యలు: తండాలు గూడెంలు మరియు చిన్న ఊర్ల నుంచి వస్తున్న విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎక్కువగా ప్రవేశాలు తీసుకుంటున్నారు. ఇక మండల కేంద్రం నుంచి వచ్చే విద్యార్థులు భోజనం కోసం ఇంటికి వెళ్లి తిరిగి కాలేజీకి రాని పరిస్థితులు తరచుగా కనిపిస్తున్నాయి. డ్రాప్ అవుట్ ప్రభావం: మధ్యాహ్న భోజనం లేకపోవడం వలన చదువుకు దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

**చట్టం ఏమి చెబుతోంది? :** జాతీయ ఆహార భద్రత చట్టం (2013) ప్రకారం మధ్యాహ్న భోజనం హక్కు 8వ తరగతి వరకు మాత్రమే.అయితే రాష్ట్రాలకు అధికారం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9 మరియు 10 తరగతులకు స్వయంగా నిధులు కేటాయించి విజయవంతంగా నిర్వహిస్తుంది. అదే విధంగా 11 మరియు 12 తరగతులకూ విస్తరించడాన్ని చట్టం అడ్డుకోదు.అంటే ఇది కేవలం రాజకీయ సంకల్పం, ఆర్థిక ప్రాధాన్యత మీద ఆధారపడి ఉంది.

**ఆర్థిక వెసులుబాటు - నిధులు ఎక్కడి నుండి?**

1. రాష్ట్ర బడ్జెట్ ప్రత్యేక నిధి: పాఠశాలల తరహాలో ఇంటర్ విద్యార్థులకు కూడా బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలి. 2. %ఱఐష్ర% ఫండ్స్: కంపెనీల సామాజిక బాధ్యతల నిధులనుంచి విద్యార్థులకు ఉపకార వేతనాల రూపంలో అందిస్తూ మేనేజ్మెంట్ హాస్టల్స్ నిర్వహిస్తూ విద్యార్థుల ఆకలి తీర్చవచ్చు. 3. ఎన్‌జీఓ భాగస్వామ్యం: అక్షయపాత్ర వంటి కేంద్రీకృత వంటశాలల సహాయం తీసుకోవచ్చు. 4. ఉన్న వస

**తుల వినియోగం:** జిల్లా పరిషత్ పాఠశాలల, సంక్షేమ విద్యాసంస్థల హాస్టల్ వంటశాలలను జూనియర్ కళాశాలలతో అనుసంధానం చేసుకోవచ్చు.

5. మెను పునర్వ్యవస్థీకరణ: మిల్లెట్స్, పప్పులు, ఆకుకూరలతో తక్కువ ఖర్చులో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందజేయవచ్చు.

**అమలు - నాణ్యత & పారదర్శకత :** ఫుడ్ సేఫ్టీ పర్యవేక్షణ: ఆహార నాణ్యత కొరకు ఇంటర్మీడియట్ కాలేజీలకు సంబంధించి ఒక ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను నిర్మించుకోవచ్చు. లేదా ఉన్న వ్యవస్థతో ఆహార పరీక్షలు, నాణ్యత నియంత్రణ చేసుకోవచ్చు.

**గ్రీన్ చానెల్ పేమెంట్స్:** గ్రీన్ ఛానల్ పేమెంట్స్ ద్వారా బకాయిలు పేరుకుపోకుండా నేరుగా చెల్లింపులు చేయవచ్చు.

**డిజిటల్ మానిటరింగ్:** విద్యార్థుల యొక్క బయోమెట్రిక్ హాజరు, ముఖ గుర్తింపు హాజరు మరియు ఈ-బిల్లింగ్ వలన వృధాని అరికట్టవచ్చు.

**సోషియల్ ఆడిట్లు:** విద్యార్థి-తల్లిదండ్రుల కమిటీలు కాలేజీ స్థాయిలో ఏర్పరచి పారదర్శకతను పరిశీలించవచ్చు.

విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు మరియు అధ్యాపక సంఘాలు అమలులో సమస్యలు ఆచరణ యోగ్య సూచనలు ప్రభుత్వానికి అందించవచ్చు. ముఖ్యంగా రాజకీయ నాయకులు అసెంబ్లీలో మరియు జిల్లాస్థాయిలో ఈ అంశాన్ని బలంగా లేవనెత్తాలి.

**పైలట్ ప్రాజెక్టు నుండి రాష్ట్రవ్యాప్తి వరకు :** 1. అత్యధిక డ్రాప్అవుట్ ఉన్న జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని మొదట అమలు పరచాలి.

ఆ తరువాత ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్త విస్తరణ చేయాలి. 2. ప్రతి వార్షిక బడ్జెట్‌లో ప్రభుత్వం స్థిర నిధి కేటాయింపు చేసుకోవాలి. 3. మిల్లెట్స్, గుడ్లు, పప్పులతో ప్రామాణీకృత ప్రత్యేక మెను తయారు చేసుకోవాలి. "ఆకలి తీర్చాలి, అభ్యాసం నిలబెట్టాలి" అనే నినాదం కేవలం నినాదం మాత్రమే కాదు - ఇది ఒక విద్యా విధానం. విద్యార్థులకు సమాన హక్కు, ఆరోగ్య భరోసా ఉండాలి. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం అక్కడితో ఆగిపోకూడదు. జూనియర్ కళాశాలలకు విస్తరిస్తేనే విద్యార్థుల భవిష్యత్తు వికసిస్తుంది.

ప్రశ్న ఒక్కటే :"ఎప్పుడు మొదలుపెడతారని?

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు


**- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్‌పై చర్యలు - రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి) :** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని, మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 1, నవంబర్, 2025 నుండి 1-డిసెంబర్ ,2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని, చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించామని, వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 1,నవంబర్ 2025 నుంచి 1,డిసెంబర్,2025 వరకు కొనసాగుతాయన్నారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు .రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు....రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) నుండి (ఎఫ్) మరియు 22 (2) (ఎ) %ఇ% ( బి ), %ఇ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ %ı.ఒ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం 1,నవంబర్ 2025 ఉదయం 6 నుంచి 1,డిసెంబర్,2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# మంచిర్యాల పట్టణం లో పెరుగుతున్న రోడ్ల గుంతలు పట్టించుకోని అధికారులు





**అవస్థలు పడుతున్న ప్రజలు,వాహనదారులు**

**మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాగా మారిన తరువాత పట్టణం శరవేగంగా మారిపోతున్నది. భవన నిర్మాణాలు, ఇతర షాపులు పెరిగి పోయాయాయి. ఆటోలు,ద్విచక్ర వాహనాలు, కార్లు ఇతర వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగింది. వీటి కారణంగా దాంతో పట్టణం లోని పలు చోట్ల ముఖ్య ప్రాంతాల్లో రోడ్లు ఖరాబు అయ్యాయి. రోడ్ల మధ్య, చివర ప్రాంతాల్లో పెద్ద పెద్ద గుంతలు పడటం, వాటిని సంబంధిత అధికారులు పట్టించుకో కపోవడం తో ప్రజలు,వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎప్పుడో ఒకసారి ఖరాబు అయిన గుంతలను పూడ్చుతున్నా కూడా చట్టిన పనిలో నాణ్యత లేక కథ మళ్ళీ మొదటికి వస్తున్నది. ఈ విషయంలో లోపం మరమ్మత్తులు చేపిస్తున్న అధికారులదా లేక మరమ్మత్తు పనులు చేసిన గుత్తే దారుదా విచారణ జరిపితే కాని తేలని చిక్కుముడి గా మారింది. ఇదిలా ఉంటె వుండు మీద కారం చల్లినట్లు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కూడా రోడ్లు చెడిపోయి రాకపోకలకు భయాన్ని కలిగిస్తున్నాయి. ఉదాహరణకు గుంత లు పడిన మంచిర్యాల హమాలి వాడకు వెళ్ళే రైల్వే అండర్ బ్రిడ్జి రహదారికి మరమ్మత్తు పనులు చేపట్టి గుంతలను మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యం లో పూడ్చారు .బాగానే ఉన్నది అయితే ఇక్కడ టిప్సు ఏమిటంటే, సిమెంట్, కంకరతో పనులను చేశారు. హమాలి వాడకు వెళ్ళే రైల్వే అండర్ బ్రిడ్జి అవతలి వైపు ఖరాబు అయిన పెద్ద గుంతను కూడా పూడ్చారు. అయితే అది మరునాడే చెడిపోయి పెద్ద గుంతగా అయ్యింది. దీన్ని తప్పించుకుంటూ వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. అదే విధంగా ఇక్కడి నుంచి కొంచెం ముందు దూరంలో ఈ రోడ్డుకే అనుబంధ గా ఉన్న రోడ్డు ఒక వైపు సూర్యనగర్, మరొక వైపు బి జోన్ వెళ్ళే రైల్వే పక్కన ఉన్న ఈ దారి మూల మలుపు పెద్ద పెద్ద గుంతల మయంగా మారింది .ప్రతి రోజు వందలాది మంది వాహనదారులు ఇది దాటి ప్రయాణించి దాటాలంటే గుర్రం లేదా ఒంటె ల మీద ఎక్కి ఊగుతూ ప్రయాణిస్తున్న వెళ్తున్నట్టు ఉంది. ఇక్కడ చినుకు పడితే చిత్తడే ఆ గుంతల్లోనే నీరు నిలవడం తో వాహన దారుల ప్రయాణం మరీ భయంకరంగా మారింది. ఇక్కడ ఏదో ఊతూతా మంత్రంగా కాకుండా యుద్ధ ప్రాతి పదికన శాశ్వత రోడ్డును వెయ్యాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు. అలాగే పట్టణం లో మార్కెట్ రోడ్డు ,రాంనగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఇరువైపుల , ముకరం చౌరస్తా ఇతర ప్రాంతాల్లో రోడ్డులకు పెద్ద పెద్ద గుంతలు పడి దర్శనం ఇస్తున్నాయి . మంచిర్యాల మున్సిపాలిటి నుంచి కార్పోరేషన్ అయిన నేపద్యం లో రవాణ సౌకర్యం మరింత సౌకర్యవంతగా ఉండాలి . కాని ముఖ్య సౌర్యం అయిన రోడ్లను బాగు చెయ్యాల్సిన బాధ్యతను అధికారులు, ప్రజా ప్రతినిధులు విస్మరించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ప్రజల వద్ద నుంచి, వాహనదారుల నుంచి వస్తున్నాయి. వీటికి మరి బాధ్యులెవరు . ఏది ఏమైనా త్వరగా పట్టణంలో చెడిపోయిన అన్ని ప్రాంతాల్లో నాణ్యత ప్రమాణతో కూడిన రోడ్లను, రోడ్ల మరమ్మత్తు పనులను చేపట్టి , గుంతలను పూడ్చి ప్రజల ,వాహనదారుల కష్టాలను తీర్చాల్సిన అవసరం ,ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

# ఐఎన్టియుసి సెంట్రల్ కార్యదర్శిగా భరపతి మారుతి



**మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన భరపతి మారుతిని ఐఎన్టియుసి సెంట్రల్ కార్యదర్శిగా ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ మినిమంవేజెస్ చైర్మన్ బి.జనక్‌ప్రసాద్ నియమించారు. ఈ మేరకు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్‌రావు సమక్షంలో భరపతి మారుతి నియామక పత్రాన్ని జనక్‌ప్రసాద్ చేతుల మీదుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి సెంట్రల్ కార్యదర్శిగా నియమితులైన భరపతి మారుతి మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కు సహకరించిన సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్,శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్‌రావు లకు కృతజ్ఞతలు తెలిపారు . తనకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమ నిర్వర్తించి కార్మికులకు ఎటువంటి సమస్య వచ్చిన నా వంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు. నాతో కాని ఎదల నా పై వారికి దృష్టి కి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని, అలాగే ముఖ్యంగా యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే రోజుల్లో యూనియన్ గెలుపులో ముఖ్య భూమిక పోషిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు జెట్టి శంకర్ రావు, కంపెల్లి సమ్మయ్య, జీవన్ జోయల్, ఏరియా బదిలీ వర్కర్ ఇంచార్జి తోకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి కొత్త ఓటర్ల నమోదుకు ఈసీ ఆదేశాలు



బజార్ హత్నూర్, నవంబర్ 2(ప్రజా జ్యోతి) : తెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తులో భాగంగా గ్రామ పంచాయతీ వార్డుల వారీ ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్లను మరోసారి నమోదు చేయాలని ఎస్ఈసీ శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. గత నెల 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండి, కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించే శాసనసభ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో ఈ నెల 15 వరకు నమోదయ్యే గ్రామీణ ఓటర్లను 'స్థానిక' ఎన్నికల ఓటర్ల జాబితాలో చేర్చాలని సూచించింది. ఎన్నికలు వాయిదా పడినా, మళ్లీ నిర్వహించాల్సి వస్తే ముందు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

# విజయనగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక





నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్, 2, ప్రజాజ్యోతి : నిర్మల్ జిల్లా విజయనగర్ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో నూతన కమిటీ ఎన్నుకోన్నరు. కాలనీ అధ్యక్షుడిగా కోరుగంటి సతీష్ రావు, ప్రధాన కార్యదర్శిగా దండి రాజమోహన్, కోశాధికారిగా ముష్కం లక్ష్మణ్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా ఏ చిన్నయ్య, సలహా సభ్యులు గా వేల్పూర్ సాయన్న యాదవ్ను ఎన్ను కోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీని అధ్యక్షులను ప్రధాన కార్యదర్శులను సలహా సభ్యులను ఘనంగా సన్మానించరు.

# కోర్టు భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**- నిర్మాణంలో నాణ్యతను పాటించాలి - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్**





**బోథ్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి) :** హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ ఆదివారం నిర్మాణంలో ఉన్న బోథ్ కోర్టు భవనాన్ని పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరును, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ కోర్టు భవనాన్ని వీలైనంత త్వరగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు బోథ్ కోర్టు న్యాయమూర్తి పి మౌనిక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్ రావు దేశ్ పాండే, సెక్రటరీ పంద్రం శంకర్ అడిషనల్ ఎస్పీ సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఆర్డీఓ స్రవంతి , తహసీల్దార్ సుభాష్ చందర్ , సర్కిల్ ఇన్ స్పెక్టర్ గురుస్వామి , ఏపీపీ శ్రీధర్ న్యాయవాదులు ఆడెపు హరీష్, ఠాకూర్ రూపేందర్ సింగ్, కుమ్మరి విజయ్ కుమార్, చౌహాన్ విక్రమ్ సింగ్, వివేక్ సింగ్, యెట్టం రాములు, ఎన్‌బిసిసి, కోర్ట్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# బాలుడిపై శునకాలు దాడి



**సారంగాపూర్ నవంబర్, 02, ప్రజాజ్యోతి :** మండలంలోని బీరవెల్లి గ్రామంలో బాలుడు సయ్యద్ సహాద్ వయస్సు 1.5 సంవత్సరాలు పై శునకాలు విరుచుకుపడి తీవ్ర గాయాలు చేశాయి. తన ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా ఆకస్మాత్తుగా దాడి చేసి ముఖ భాగం, తలపై గాయపరిచాయి. వెంటనే కుటుంబసభ్యులు రక్తస్రావం ఎక్కువ అవుతుండడంతో నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలపాగా వెంటనే బాలుడిని హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు.గ్రామ ప్రజలు ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ, శునకాలు దాడులు రోజురోజుకి పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సుర్జాపూర్ పోస్ట్ కార్యాలయంలో ఆధార్ సెంటర్



**ఖానాపూర్ నవంబర్ 2(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో గల పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ సెంటం ను ఏర్పాటు చేయనున్నట్లు నిర్మల్ సబ్ డివిజనల్ అధికారి సందీప్ ఒకే ప్రకటనలో తెలిపారు. తాత్కాలికంగా సోమవారం నుంచి 3రోజుల పాటు ఆధార్ కేంద్రం ను ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇందులో అన్ని రకాల పింఛన్ దారులతో పాటు, ఇతరత్ర కు సంబంధించి ఆదర్లో ఉన్న తప్పులను కూడా స్థానిక ప్రజలు, మండల వాసులు సద్వినియోగం చేసుకువాలని సందీప్ తెలిపారు.మండల వాసులు,పట్టణ వాసులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలని ప్రకటనలో కోరారు

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- 64 వాహనాల సీజ్ - ఏఎస్పి రాజేష్ మీనన్**







**ఖానాపూర్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి(ప్రజా) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో మైనర్ డ్రైవింగ్‌లపై తనిఖీలు చేయడం జరుగుతుందని ఏ ఎస్ పి రాజేష్ మీనన్ తెలిపారు ఈ మేరకు ఖానాపూర్ కడెం పెంబి దాస్తురా బాద్ మండలంతో పాటు మామడ లక్ష్మణ్ చందా నిర్మల్ రూరల్ మండలాల్లో విస్తృత తనిఖీలు ఆయా స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో పాటు సిబ్బంది తనిఖీలు చేసి 64 వాహనాలను సీజ్ చేశారన్నారు అయితే చట్ట విరుద్ధంగా ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వయస్సు మీరని మైనర్లు డ్రైవింగ్ వాహనాలు నడపడం నేరమని వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రత్యేక తనిఖీల్లో భాగంగా సీజ్ చేసిన వాహనాలతో పాటు మైనర్ పేరెంట్స్ తో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించినట్లు తెలిపారు పెండింగ్ లో ఉన్న 45 వాహనాలకు సంబంధించిన 11వేల 295 రూపాయల విలువగల చలాన్ ల వసూలు చేశామన్నారు

# ఘనంగా పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి జయంతి వేడుకలు



**జన్నారం, నవంబర్ 2 (ప్రజాజ్యోతి) :** అఖిల భారత విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున శ్రీ మద్విరాట్ విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 417 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభావవంతమైన కాలజ్ఞానం బోధించి, సకల జనుల హితం కోరిన గొప్ప సంఘసంస్కర్త, భవిష్యత్ దర్శి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షుడు గురవయ్య, ప్రధాన కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్, ఇందూరి శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పలు సమస్యలను పరిష్కరించాలి



**మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పలు సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా సీనియర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్కే- 6 కాలనీలో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ, గత 26 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువు భత్యంతో కూడిన పెన్షన్ ను 50 శాతానికి పెంచాలని అధికారులకు మాదిరిగానే విశ్రాంత ఉద్యోగులకు కూడా సిపిఆర్ఎంఎస్ మెడికల్ హెల్త్ కార్డు 25 లక్షల వరకు వైద్య ఖర్చులను అందించాలని కోరారు. అదేవిధంగా 2016 నుంచి పెరిగిన గ్రాట్యుటీ 20 లక్షలు విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని, ఏరియా హాస్పిటల్ లో ఉచితంగానే వైద్యం అందించాలని, సింగరేణి లో మారు పేర్ల సరి చేయాలని, మెడికల్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని,తదితర విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఈ సమావేశం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సీనియర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఏ గంగయ్య ,నాయకులు పెద్దెం రాములు , భూపతి మల్లయ్య, బి కొమురయ్య, ఏ పోశం, కే బుగ్గయ్య జి బుచ్చయ్య, కె చారి, లచ్చయ్య, దేవిద్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ నవంబర్ 02 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) మహబూబ్ నగర్ నగరంలోని వీరన్న పేట లో గల హెచ్ఎన్ ఫంక్షన్ హాల్‌లో మోషన్ ఈ అజార్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉచితంగా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయమని ఆయన చెప్పారు . ప్రజా ప్రభుత్వం కూడా వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఆయన చెప్పారు. గతంలో కంటే కూడా మెరుగైన వైద్యం ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పైన దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఏదైనా ఆపత్కాలంలో ఉపయోగపడేలా తప్పకుండా మెడికల్ ఇన్సూరెన్స్ తీసుకోవడం ప్రతి కుటుంబం కర్తవ్యంగా భావించాలి అని అన్నారు. మెడికల్ క్యాంపులో సేవలు అందించిన వైద్యులకు ఎమ్మెల్యే ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, మోసిన్, హాజి, చిన్న వీరభద్రయ్య, అంజయ్య వివిధ ఆసుపత్రుల వైద్యులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ధ్యానం ప్రయోజనం ప్రతిఒక్కరికి చేరాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ నవంబర్ 02 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ధ్యానం ద్వారా కలిగే ఆధ్యాత్మిక, మానసిక ప్రయోజనాలు ప్రతి ఇంటికీ చేరాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హన్వాడ మండలం దాచక్ పల్లి గ్రామంలోని మహేశా పిరమిడ్ ధ్యాన కేంద్రం 13వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నో గ్రామాల్లో ధ్యానం ప్రాచుర్యం ఇంకా పూర్తిస్థాయిలో జరగలేదని, అందువల్ల ధ్యానం ప్రయోజనాలను ప్రజల్లో మరింతగా విస్తరించాలని అన్నారు. పిల్లల్లో ఏకాగ్రత, మంచి ప్రవర్తన, సానుకూల దృక్పథం పెంపొందేందుకు ధ్యానం కీలకమని, సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉన్న ఈ కాలంలో పిల్లల మనస్సును ప్రశాంతంగా ఉంచేందుకు ధ్యానం తప్పనిసరి సాధనగా మారిందని చెప్పారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల అనుమతితో ధ్యాన కార్యక్రమాలు నిర్వహించండి, ఇది కేవలం రూపకల్పన కాకుండా నిజమైన భక్తి, ఆత్మీయత, సేవభావంతో జరిగితేనే ఫలితాలు దక్కుతాయని సూచించారు. "మనసును నియంత్రించగలిగితే సగం సమస్యలు స్వయంగానే పరిష్కారమవుతాయి. ధ్యానం అలవాటు చేసుకున్న పిల్లలు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారు. ఇది రాబోయే తరాలకు అందించగలిగే గొప్ప బహుమతి" అని ఎమ్మెల్యే అన్నారు. ధ్యానం ప్రాధాన్యతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తులో అధికారిక సిలబస్‌లో చేర్చే దిశగా కృషి చేస్తామని, దీనిలో పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.పీ. వెంకటేష్, బుద్దారం సుధాకర్ రెడ్డి, వేముల కృష్ణయ్య, టంకర కృష్ణయ్య యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వి. మహేందర్ యాదిరెడ్డి, మహేశా పిరమిడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నమ్మకం పతనం..!

– "కలం రక్తం కాదు, న్యాయం రాయడానికి శక్తి" కానీ ఇప్పుడు అది కూడా ఉమ్మడి జిల్లా బ్యూరోల హోదా పేరుతో అమ్మకానికి పెట్టేశారు..!

మహబూబ్ నగర్ నవంబర్ 02 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో "విలేకరి" అనే పదం ఒకప్పుడు గౌరవానికి ప్రతీక. ఇప్పుడు మాత్రం "ఒక పాస్ %–% రెండు లావాదేవీలు" అన్న కొత్త నిర్వచనం ఏర్పడింది. పత్రికా బాటలో నడవాల్సిన వారు "పెట్టుబడి బాటలో" నడుస్తున్నారు."చెట్టు వేరే నీరు తాగితే పండు చేదుగా మారుతుంది" అని అంటారు. అలాగే వార్తకు నిజం కాకుండా నోట్లు జతచేస్తే, సమాజం విషపూరితమవుతుంది. ఒకప్పుడు "వార్త అంటే వాస్తవం" అని నేర్పారు, ఇప్పుడు "వార్త అంటే వ్యాపారం" అని నేర్పుతున్నారు వైట్ కాలర్ ఉమ్మడి జిల్లా బ్యూరోలు , "కలం జడ్చి కొట్టాలి కానీ, కాసుకు వంగకూడదు" అన్న విలువలు నేడు మాయమయ్యాయి. మునుపు పత్రికలో పేరు రాసినంత గౌరవం ఉండేదిబీఇప్పుడు పత్రికలో "రేటు" చెప్పినంత లాభం ఉంది."నోట్లో నీతి %–% చేతిలో లాభం" అన్న ద్వంద్వ స్వభావం విలేకరితనాన్ని పాతాళంలోకి నెట్టేస్తోంది.ఒకప్పుడు ప్రజల కోసం రాసిన కలం, ఇప్పుడు ప్రభావవంతుల కోసం ప్యాకేజీల లేఖలు రాస్తోంది."వార్త" కంటే "వార్తావాహకుడి" విలువ ఎక్కువైన ఈ దశలో, ప్రజా విశ్వాసం శవపేటికలో పడిపోయింది."పొగ తాగితే ఊపిరి పోతుంది, అబద్ధం రాస్తే ఆత్మ పోతుంది" కానీ కొందరు విలేకర్లు ఆత్మకే అద్దె ఒప్పందం రాసేశారు మన ఆలిబాబ బ్యాచ్.ప్రజలు నిశ్శబ్దంగా ఉన్నంత కాలం ఈ కృత్రిమ ప్రతినిధులు పేట్రేగిపోతూనే వుంటారు. ఇక నైనా ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులు, కలెక్టర్లు, అధికారులు కూడా "ఎవరు నిజమైన జర్నలిస్టులు, ఎవరు నకిలీ న్యాయవాదులు" అనే గీత గీయాల్సిన సమయం ఆసన్నమైంది."వార్త రాయడమే విలేకరితనం కాదు న్యాయం నిలబెట్టడమే విలేకరితనం.!' 'ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభం అంటారు.కానీ ఆ స్థంభం పాతిక రూపాయల కాంట్రాక్టలతో మెరుస్తుంటే, ప్రజాస్వామ్య పునాది వంగిపోతుంది."చెట్టు కొమ్మ కూలితే నీడ కూలుతుంది" అదే పరిస్థితి వసూళ్ల రాయుల్ల మూలంగా నేడు జర్నలిజం మీద పడుతోంది.ఇప్పుడు ఒక్క ప్రశ్న "ప్రజల విశ్వాసాన్ని రక్షించాలా? లేక లావాదేవీల గదిలో తాళం వేసి పెట్టాలా?"జవాబు ఒక్కటే "సత్యం అమ్ముడవదుబీ దాన్ని రాసే మనిషి అమ్ముడైతేనే ప్రజా నమ్మకం పతనం." అవుతుంది. ప్రజల నమ్మకం చనిపోయే రోజు విలేకరితనం కూడా అంతమవుతుంది. అందుకే%ొ%"కలం మళ్లీ గౌరవం పొందాలి, కాదు అంటే ప్రజాస్వామ్యం శవపేటికలోకి చేరుతుంది." ఉమ్మడి జిల్లా ప్రతినిధుల ఆగడాలు!ప్యాకేజీ ఇవ్వని ప్రజా ప్రతినిధులపై "వార్తల" పేరిట ప్రతీకార ప్రచారం ు గూటం దింపినట్టు గర్వపడే కొందరు బ్యూరోలు ఇప్పుడు కలాన్ని కత్తిగా మార్చారు.'కర్రు కాల్చి వాత పెట్టకపోతే వీరి ఆగడాలు ఆగవు.!' "కలం న్యాయం కోసం కాకుండా లాభం కోసం నడిస్తే ు పత్రిక కాగితం అవుతుంది, చరిత్ర కాదు."

## నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

- పిల్లల ప్రాణాలు పోయాక చూస్తారా అధికారు
- హాస్టల్స్ వైపు కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు
- జిల్లాలో ఉన్న అధికారులు నిర్లక్ష్యం వీడాలి
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్స్
- ధర్మవరం బీసీ హాస్టల్ విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్రమైన దర్యాప్తు చేయాలి
- విద్యార్థి సంఘ నాయకులు మండిపడ్డారు







అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 02:ఫుడ్ పాయిజం వల్ల విద్యార్థులు అస్వసతకు గురైన విషయం తెలిసిందే అది ఎలా జరిగింది ఎందుకు జరిగింది అని ఆదివారం రోజున పిడిఎస్ యు,పి వై ఎల్ , యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు ధర్మవరం బీసీ బాలురు హాస్టల్ ను సందర్శించారు అనంతరం వారుమాట్లాడుతూ..జిల్లా విద్యాశాఖ అధికారులు హాస్టల్లో వైపు కన్నెత్తి చూడకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని చూడకుండా ఫోటోలకే పరిమితమైన జిల్లా విద్యాశాఖ అధికారులు,హాస్టల్లో సంక్షేమ అధికారులు విద్యార్థులు నిరంతరం సమస్యలతో పోరాడుతూనే ఉన్నారు. విద్యార్థులు తమ ప్రాణాలకు అస్వస్థతకు వచ్చినప్పుడే అధికారులకు గుర్తొస్తుంది విద్యార్థులు చనిపోతే ఎవరు బాధ్యత అసలు బాగున్నప్పుడు హాస్టల్ లో వార్డెన్స్ ఏ రీతిగా వ్యవహరిస్తున్నారు విద్యార్థుల పట్ల విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం పెడుతున్నారా లేదా అనేది పర్యవేక్షణ లేదు.హాస్టల్ వాడెన్స్ కు తొత్తుగా ఉండి పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారు అధికారులు ఎంతవరకు కరెక్ట్.అధికారులు నిర్లక్ష్యం వీడాలి ప్రభుత్వం ఏదైతే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని చెప్పిన హాస్టల్లో మాత్రం ము మెనూ ప్రకారంగా పెట్టడం లేదు.కానీ కచ్చితంగా మీరు పెట్టాల్సిందే.విద్యార్థుల కడుపు కొట్టి మీరు సంపాదించుకుంటున్నారు ఇలా చేయడం అధికారులకు సిగ్గు అనిపిస్తే లేదా.హాస్టల్లో దాదాపుగా అక్కడ మిషన్ భగీరథ వాటర్ పైపు లీకేజీ కావడంతో విద్యార్థులకు కలుషిత నీరు తాగడం చేత మరియు విద్యార్థులకు ఉడికి ఉడకని భోజనం పెట్టడం చేత విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న అధికారులు ఫుడ్ పాయిజన్ అయిన తర్వాత హడావుడిగా చర్యలు తీసుకోవడం తప్ప జిల్లా స్థాయి అధికారులు హాస్టల్లో సందర్శించడంలో విఫలమయ్యారని విద్యార్థుల్లో హాస్టల్లో సమస్యలు పరిష్కరించమని ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఆర్వో ప్లాంట్ చెడిపోయి దాదాపు ఆరు నెలలు కావస్తున్న అక్కడున్నటువంటి వార్డెన్ కానీ అధికారులు కానీ రిపేర్ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. మిషన్ భగీరథ లీకేజ్ కావడం చేత అధికారులు హడావుడి పైప్ లైన్ ను వేయడం జరుగుతుంది.విద్యార్థుల ప్రాణాలంటే జిల్లా విద్యాశాఖ అధికారులకు ఏ ఒక్కరికి ఏ ఒక్క అధికారికి విద్యార్థుల పట్ల ప్రేమ లేకపోవడమే ఇలాంటి సంఘటనలను జరుగుతా ఉన్నాయి.హాస్టల్లో బోరు నీళ్ల ఉన్న ఉప్పునీరుగా ఉన్న పరిస్థితి వంట చేసుకోవడానికి రాని పరిస్థితి అక్కడ ఉన్నటువంటి వర్కర్ల సహాయంతో విద్యార్థులను ఆసుపత్రికి చేర్పించడం జరిగింది నిరంతరం ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్యాశాఖ అధికారులు సంక్షేమ శాఖ అధికారులు నిరంతరం హాస్టల్ లపై నిగా ఉంచాలని కోరారు.ఈకార్యక్రమములో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు.హాలింపాషి,పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు బిరెల్లి దానయ్య,యు ఎస్ ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగస్వామి.

## కామ్రేడ్ పెద్ద రాములు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగించాలి

### – సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. అమరజీవి కామ్రేడ్ పెద్ద రాములు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఆదివారం వీపనగండ్ల మండల కేంద్రంలోని సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ అమరజీవి పెద్ద రాములు సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది.ఈ సభకు మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తన జీవితాన్ని ప్రజల కోసం అర్పించారని ఆయన జీవిత ప్రస్థానం ఎన్నో దాడులు ఎదుర్కొని సిపిఎం పార్టీని నిర్మాణం చేశారన్నారు.ఈ ప్రాంతంలో కామ్రేడ్ నరసింహ అనేకమంది చేసిన త్యాగాల నుంచే భవిష్యత్తు ఉద్యమ మొలకలు వచ్చాయన్నారు.పెద్ద రాములు ఆశయాల కోసం పునరంకితం కావడమే అందరికీ మార్గం కావాలన్నారు.ప్రజా ఉద్యమాలే గీటురాయిగా ముందుకు సాగాలన్నారు.ఈ సభలో సిపిఎం ఉమ్మడి మాజీ మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి కిల్లే గోపాల్,వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి జబ్బార్, సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఎస్.గోపి మండ్ల రాజు, జిల్లా కమిటీ సభ్యులు మహబూబ్ బాషా, మండ్ల కృష్ణయ్య,బాల్య నాయక్, రమేష్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి ప్రసాద్ గౌడ్,డి. కృష్ణయ్య, జెవివి రాష్ట్ర నాయకులు జితేందర్, కురుమయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. ఆది, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి,గ్రామ నాయకులు సిహెచ్ వెంకటయ్య, అశన్న,ఈశ్వర్,వెంకటేశ్వర్లు గౌడ్,రామకృష్ణ,నవీన్, పార్టీ,ప్రజాసంఘాల నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారి పై రాకపోకలు షురూ

- ట్రాఫిక్ ప్రికాషన్స్.. పాటించిన ఎస్ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ బృందం
- విపత్తు సహాయక చర్యలు పాల్గొన్న ఉన్నత పోలీస్ అధికారులు
- సహాయక చర్యల్లో ముమ్మురంగా పాల్గొన్న.. కాంట్రాక్టర్
- భారీ వర్షంతో.. అలుగులు ముత్తటిల ప్రవాహంతో .. రోడ్డు వంతెన కూలింది
- ఆర్ ఓ సీఈ కృష్ణ ప్రసాద్










నాగర్ కర్నూల్ నవంబర్ 2( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి). తుఫాను ప్రభావంతో.. గత మూడు రోజులుగా శ్రీశైలం హైదరాబాద్ ఎన్ హెచ్ 765 జాతీయ రహదారిపై లతీఫూర్ వద్ద వరద ఉధృతికి రోడ్డు డ్యామేజ్ అయి రెండో వంతెన కూలిన విషయం విధితమే.. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న ఎస్ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ పవన్ కుమార్ రెడ్డి తన బృందంతో సహాయక చర్యల్లో ముమ్మురంగ పాల్గొని. ట్రాఫిక్ ప్రికాషన్స్ పాటిస్తూ.. వాహనదారులకు ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా.. రేఅనగా పగలనక రోడ్డు పనుల్లో, చురుకుగా మమేకమై రోడ్డు పునరుద్ధరణకై సహాయ సహకారాలు అందించారు. అదేవిధంగా సంఘటన స్థలంలో ఆర్ ఓ సి ఈ కృష్ణ ప్రసాద్, ఈ ఈ ధర్మారెడ్డి, డి ఈ రమేష్, ఎస్ఎస్ఆర్ అధినేత పవన్ కుమార్ రెడ్డితో కలిసి లతీపూర్ సమీపంలోని కూలిన వంతెన వద్ద హుటా హుటిన సందర్శించి సహాయక చర్యలు పరిశీలించి రాకపోకుల కొరకు ఉన్నత అధికారులు కాంట్రాక్టర్ బృందంతో రాకపోకలు జరిగే విధంగా రోడ్డు పనులను వేగవంతం చేశారు. తద్వారా ఆదివారం శ్రీశైలం– హైదరాబాద్ జాతీయ ఎన్ హెచ్ 765 పై మధ్యాహ్నం ఒకటి గంట నుంచి రాకపోకలు ప్రారంభం అయ్యాయని ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన ఆర్వో కృష్ణ ప్రసాద్ తెలిపారు.

**భారీ వర్షంతోనే వంతెన రోడ్డు డ్యామేజ్: ఆర్ ఓ సిఈ కృష్ణ ప్రసాద్**

తుఫాన్ నేపథ్యంలో 27 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదుతో కుంభవృష్టితో చెరువులు కుంటలు నదుల అలుగులు పారడం ద్వారా వరద నీళ్లు క్రాస్ ఫ్లోటింగ్ తో ప్రవహించడం వల్లే శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి కోతకు గురైందని. ఆర్ ఓ సిఈ కృష్ణ ప్రసాద్, ఈ ఈ ధర్మారెడ్డి వ్యాఖ్యానించారు.. ఎస్ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ పవన్ కుమార్ రెడ్డి బృందం పనుల్లో.. రోడ్డు ప్రికాషన్స్ పాటించడం అభినందనీయమని ఉన్నత అధికారులు కొనియాడారు. అదేవిధంగా అచ్చంపేట డివిజన్ డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్ రాకపోకలకు ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ కంట్రోల్ చేసినందుకు ప్రత్యేకంగా పోలీస్ శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సత్యనారాయణ రావు ఆత్మ శాంతి చేకూర్చాలి

### – కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ నేతలు



కొల్లాపూర్ నవంబర్ 2 ప్రజా జ్యోతి. తెలంగాణ మాజీమంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన కొల్లాపూర్ తాలూకా వాసులు రాష్ట్ర మరియు.మండల నాయకులు.హైదరాబాదు కాక పేట్ లోని వారి నివాసంలో సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు. అనంతరంమాజీ మంత్రి హరీష్ రావునూ కలిసిన వారితోపాటు ఒక రెండు నిమిషాలు మౌనం పాటించి వారి తండ్రి ఆత్మ శాంతించాలని కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ నేతలు భగవంతుని కోరుకున్నారు. కార్యక్రమంలో. రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు. కొల్లాపూర్ టౌను వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజ్ కట్ట శ్రీనివాస్. ఎన్మనబెట్ల బీఆర్ఎస్ నాయకులు మాలే భాస్కర్ గౌడ్. కేతావత్ సూర్య నాయక్ మీడికంటి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారత దేశ ప్రజలకు సైనికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### – సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు




కొల్లాపూర్ నవంబర్ 2 ప్రజా జ్యోతి. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీని విమర్శించడం వారు మాట్లాడిన వాక్యాలను వెనక్కి తీసుకొని భారత దేశ ప్రజలకు సైనికులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని. కొల్లాపూర్ ఎన్టీఆర్ చివరస్త దగ్గర సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కేతూరి నారాయణ మాట్లాడుతూ. పాకిస్తాన్ భారత్ పై దాడి చేసినా, భారత్ ప్రతిస్పందించలేదు అనే వ్యాఖ్యలు మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి వారి వాక్యాలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వాన్ని హెచ్చరించారు. భారతదేశంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే దుష్ప్రయత్నమే చేస్తున్నారు తప్ప వేరే ఆలోచన ఏమీ లేదని మాట్లాడారు. మన సైనికుల త్యాగాన్ని అపహాస్యం చేయడం దేశం కోసం త్యాగం చేసిన వీర జవాన్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా, బాధ్యత గల స్థాయిలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రాజకీయ వేదికపై నుండి అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాలుగు ఓట్ల కోసం ఒక ముఖ్యమంత్రి స్థాయి మరచి మన దేశం గురించి మన దేశాన్ని కించపరుస్తూ మన సైన్యానికించపరుస్తూ హేళనగా మాట్లాడిన ముఖ్యమంత్రి రాబోయే రోజుల్లో మీకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడారు. అనంతరం వారిని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకున్న పోలీస్ శాఖ. కార్యక్రమంలో. రాష్ట్ర జిల్లా తాలూకా మండల గ్రామ స్థాయి బిజెపి పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ భగవద్గీత పారాయణం చేయాలి



- సకల జీవరాసులకు శ్రీకృష్ణుడు భగవద్గీతను బోధించారు
- త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞాన ప్రచారం.
- త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి కమిటీ సభ్యులు



**నడికుడ నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా నడికుడ మండలం చౌటుపర్తి గ్రామంలో భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదివి అందులో శ్రీకృష్ణ భగవానుడు అందించిన జ్ఞానాన్ని పొందాలని భగవద్గీత జ్ఞానం ప్రతి మనిషికి సంబంధించింది. 5000 సంవత్సరాలకు పూర్వం భగవద్గీత జ్ఞానం వెలువడిందని. త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి తెలిపారు. ఆదివారం మండలంలోని త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ ఆధ్యాత్మిక దైవ గ్రంథాల జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ, భగవద్గీత జ్ఞానం ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమైందని సూచించారు. భగవద్గీత ప్రతి మనిషికి సంబంధించిన మహోన్నతమైన గ్రంథం అని ఈ సందర్భంగా తెలిపారు. నేటికీ 5000 సంవత్సరాలకు పూర్వం భగవద్గీత వెలువడిందని ఆయన తెలిపారు. నాడు భూమి మీద నివసించే మానవజాతి అంతా ఒకే సమాజంగా జీవించేవారని ఆయన స్పష్టం చేశారు. నాడు మతాలు కులాలు లేనందున భగవద్గీతను శ్రీకృష్ణ భగవానుడు బోధించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలోనే భగవద్గీతను ప్రతి వ్యక్తి చదవాలని అందులో శ్రీకృష్ణ భగవానుడు ప్రబోధించే జ్ఞానాన్ని అందరూ గ్రహించుకోవాలని ఆయన కోరారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశీస్సులతో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి సభ్యులు గోపికృష్ణ, రాహుల్ చారి, అభిరామ్ చారి, కుమారస్వామి, రామస్వామి, నరేష్, రాంబాబు, రాధిక, చంద్రమ్మ, సరిత, ప్రియాంక, పద్మ, ఆశ్రిత, అద్వితీయ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలలో వ్యాధులు రాకుండ చర్యలు





**హనుమకొండ 02 నవంబర్ (ప్రజాజ్యోతి) :** వరద ప్రభావిత ప్రాంతాలలో వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటూ వైద్యాధికారులు సిబ్బంది వచ్చే వారం రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ డి .రవీంద్ర నాయక్ ఆదేశించారు.ఈరోజు ఆయన హనుమకొండ వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ ఏ అప్పయ్య డాక్టర్ బి సాంబశివరావు లతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి అక్కడ తీసుకుంటున్న చర్యలు నిర్వహిస్తున్న వైద్య శిబిరములను పరిశీలించారు. అమరావతి నగర్ ప్రగతి నగర్ లను సందర్శించి అమరావతి నగర్ లో నిర్వహిస్తున్న వైద్య శిబిరమును సందర్శించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి వైద్యాధికారి డాక్టర్ మాలికను గత మూడు రోజులుగా వారి పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే వివరాలు, నిర్వహిస్తున్న వైద్య శిబిరములు, క్యాంపులకు చికిత్స నిమిత్తం ఎలాంటి సమస్యలతో వస్తున్నారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నీరు నిలువ ఉండడం, నీరు, ఆహార పదార్థాలు కలుషితం కావడంకావడం, పరిశుభ్రతకు సంబంధించిన సమస్యల వల్లఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది కాబట్టి వారం రోజులపాటు అప్రమత్తంగా ఉంటూ ఇంటింటి సర్వే నిర్వహిస్తూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు చికిత్స అందిస్తూ అవసరమైన వారిని పిహెచ్సికి రిఫర్ చేయాలని అలాగే కలుషిత నీరు ఆహార పదార్థాల ద్వారా డయేరియా ,డీసెంట్రీ వంటి వ్యాధులు రాకుండా వారికి త్రాగునీరు అలాగే తినే ఆహార పదార్థాల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలన్నారు.

మున్సిపల్ ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజారెడ్డి తీసుకుంటున్న చర్యలను వివరించారు. వరంగల్ నగరంలో ప్రాంతాలను పరిశీలించిన అనంతరం హనుమకొండ డిఎంహెచ్ఓ కార్యాలయంలో డిఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పరిస్థితిని సమీక్షించిన అనంతరం వచ్చే వారం రోజులపాటు వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కలుషిత నీరు కలుషిత ఆహార పదార్థాల వలన అలాగే దోమల వలన వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ ఉండాలని, ప్రోగ్రాం అధికారులు క్షేత్రస్థాయిలో గృహ సర్వే, వైద్య శిబిరముల నిర్వహణ, పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడంలో వైద్యాధికారులు, సిబ్బందితో సమన్వయంగా పని చేయించాలన్నారు.నీటి నిల్వల వలన లార్వా వృద్ధి చెంది దోమల ద్వారా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది కాబట్టి కార్పొరేషన్ సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ యాంటీ లార్వా నివారణ చర్యలు అలాగే ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య, వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ బి.సాంబశివరావు అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి.మదన్మోహన్రావు, టీబీనియంత్రణాధికారి డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్త దార్ అహ్మద్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ మంజుల, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డివరంగల్ డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్ కొమురయ్య, డాక్టర్ మోహన్ సింగ్,డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ఉదయరాజ్ డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం ఇచ్చేది బిక్ష కాదు

- ఎకరాకు రూ. 50 వేల పరిహారం ఇవ్వాలి
- పంటలకు బీమా అమలు చేయాలి
- టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ డిమాండ్





**ఎల్కతుర్తి నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :** తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది భిక్ష కాదని, అన్నదాతలను ఆదుకోవాల్సిన బాధ్యత సర్కార్ పై ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన వర్షం నష్టపై ఎల్కతుర్తి మండలంలోని రైతు రక్షణ సమితి బృందం ఆధ్వర్యంలో మండలంలో పలు గ్రామాల పంట క్షేత్రాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పొలాటి సంపత్ రావు అనే రైతుకు 10 ఎకరాల పంట పొలం నష్టం రాజేశ్వరరావు 5 ఎకరాల ధాన్యం వాగులో కొట్టుకుపోవడం నష్టం వాటిలిందని వారిని పరామర్శించారు వారికి ధైర్యం చెప్పి ఓదారి చారు సర్కార్ ప్రకటించిన ఎకరాకు రూ. 10 వేలు ఎటు సరిపోవని చెప్పారు తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరానికి 50వేల పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పంట బీమా అమలు చేసి రైతుకు అండగా నిలవాలని అన్నారు. తడిసిన మొలకెత్తిన వడ్లను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తమది రైతు ప్రభుత్వం అని పేర్కొనే కాంగ్రెస్ సర్కార్ ఆచరణలో రైతులకు న్యాయం చేయడం లేదని అభిప్రాయపడ్డారు. రైతు పక్షాన చిత్తశుద్ధితో నిలిస్తేనే ప్రజా ప్రభుత్వానికి పేరు ఉంటుందని సూచించారు. రైతుల పక్షాన వారికి న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇరువాల సాంబయ్య, బుగ్గ బాబు, చల్లూరి వేణు, సారయ్య, మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి





**ఆత్మకూరు, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :** ఆపరేషన్ సిందూర్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు వెంటనే దేశ ప్రజలకు, దేశ సైనికులకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాకిస్తానోడు ముడ్డి మీద తంతే అని మాట్లాడి మన భారత సైన్యాన్ని అవమానించి పాకిస్తాన్ని పొగుడుతూ.. మన భారత ఆర్మీ ని అవమానించినందుకు నిరసనగా ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో జాతీయ రహదారిపై బైఠాయించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి గారు మీరు కనీసం ఒక్క రోజైనా బార్డర్లో ఉండి చూడండి వారు మన కోసం కుటుంబాలను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశసేవలో నిమగ్నమై దేశాన్ని కాపాడుతుంటే ఈరోజు మీరు ఇంత స్వేచ్ఛగా పాకిస్తానీ పొగుడుతూ మాట్లాడుతున్నారంటే అది కూడా భారత్ రక్షణ దళ బిక్షే, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒక వర్గం ఓట్ల కోసం పాకిస్తాన్ ను పొగుడుతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడకండి భారత సైన్యాన్ని కించపరిచినట్టు మాట్లాడితే కన్నతల్లిని అవమానించినట్టే ఎలక్షన్లో గెలుపు ఓటములు సహజం అంతమాత్రాన భారతదేశాన్ని భారత సైన్యాన్ని కించపరిచినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు తక్షణమే దేశ ప్రజలకు దేశ రక్షణ దళాలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, కిసాన్ మోర్చా నియోవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు బయ్య రాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, ఊగ సాయి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య, భూత్ అధ్యక్షులు నకినబోయిన రమేష్, కుక్కల కుమారస్వామి, బయ్య శ్రీనివాస్, బండి శ్రావణ్ కుమార్, చెంచు రవి, బత్తిని రాజశేఖర్, వేముల సాయిరెడ్డి, భయ్యా కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెంథో తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**టేకుమట్ల నవంబర్ 2 ప్రజాజ్యోతి :** మండలంలోని రామకృష్ణాపూర్(వి) గ్రామ చలివాగు పరిహవాహక ప్రాంతంలో ఉన్న పంటపొలాలు మూడు రోజుల క్రితం వచ్చిన మెంథో తుఫాన్ వల్లమండలంలోని ద్వారకా పేట, బూర్నపల్లి, వెంకట్రావ్ పల్లి, ఎంపేడు, కుందన పల్లి, గుమ్మడివెల్లి, వెలిశాల, ఆశీరెడ్డిపల్లి, రాఘవరెడ్డి పేట, టేకుమట్ల, అంకుశంపూర్, సోమనపల్లి, సుబ్బక్క పల్లి గ్రామాలలోపూర్తిస్థాయిలో పొలాలు నేలమట్టం అయ్యాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండలపార్టీ నాయకులు రామకృష్ణాపూర్ (వి)గ్రామ చలి వాగు పరివాహక ప్రాంత పొలాలను పరిశీలించినారు.అవి పూర్తిస్థాయిలో నీటిలో మునిగిపోయాయి.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారంఎకరానికి 50000 రూ.చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ ప్రాంతంలో గత రెండు, మూడు సంవత్సరాలుగా వర్షాకాలంలో పంట వేస్తే చలివాగు పొంగి పంటపొలాలు మునిగిపోతున్నాయి. అలాగే వేసంగి పంట వేస్తే నీళ్లు లేక పొలాలు ఎండిపోయాయి. సరైనసమయానికి ప్రభుత్వం నీటిని చలివాగుకు విడుదల చేయలేకపోయింది. మండల వ్యవసాయ అధికారులు ఇప్పటి వరకు నష్టపోయిన రైతులను కలువలేదని ఇక్కడిరైతులు చెప్తున్నారు. అధికారులు వెంటనే రైతుల దగ్గరకు వెళ్లి పంట పొలాలను పరిశీలించి నష్టాన్ని ప్రభుత్వానికి పంపించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్,మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,మండల నాయకులు బందెల నరేష్,అచ్చే లచ్చయ్య లడే నవీన్ కుమార్, ఎండి అక్రమ్,అల్లకొండ సారయ్య,రైతులు అప్పనికొమురయ్య,కర్రె శ్రీనివాస్,గుంటుకు స్వామి,చెక్క ఓదెలు,కర్రె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హనుమకొండ 01 నవంబర్ (ప్రజాజ్యోతి) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో హనుమకొండ లోని పలు కాలనీల్లో వరద ముంపుతో ఇండ్లు, సామగ్రి, ఇతరత్రా నష్టం కలుగగా శనివారం సర్వే బృందాలు సేకరించిన వివరాలను కలెక్టరేట్ కార్యాలయంలో కంప్యూటరీకరణ చేస్తుండగా ఆదివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. డేటా ఎంట్రీ సిబ్బంది ముంపు కాలనీల్లో నష్టపోయిన వారి వివరాలను నమోదు చేస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సేకరించిన అన్ని వివరాలను డేటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. సర్వే వివరాలను సోమవారం నాటికి ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావ్ సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

## సీఎం వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి రాస్తారోకో





**పరకాల, నవంబర్ 02, (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశిస్తూ జూబ్లీహిల్స్ ఓటర్లను బెదిరించే విధంగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని, భారతదేశ సైన్యం పట్ల ఆగౌరవంగా మాట్లాడడం, వారి ధైర్యసాహసలను కించపరిచే విధంగా,నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, భారతీయ జనతా పార్టీ నాయకులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయంతి లాల్ ,దేవనూరు మేఘనాథ్, బెజ్జంకి పూర్ణ చారి,దగ్గు విజేందర్ రావు, మార్త బిక్షపతి, చందుపట్ల రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

- కాంగ్రెస్ దేశ వ్యతిరేక బుద్ధి చూపెట్టిన రేవంత్ రెడ్డి - రేవంత్ రెడ్డి దేశ ప్రజలకు రక్షణ దళాలకు క్షమాపణ చెప్పాలి
- రేవంత్ వ్యాఖ్యలు ముస్లిం సంతుష్టీకరణకు పరాకాష్ట - బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్



**టేకుమట్ల నవంబర్ 2 ప్రజాజ్యోతి :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా టేకుమట్ల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలోరేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన భారతీయ జనతా పార్టీ. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరొక్కసారి కాంగ్రెస్ దేశ వ్యతిరేక బుద్ధిని బయటపెట్టాయన్నారు. పాకిస్తానోడు వచ్చి ముడ్డి మీద తన్నిండు అనడంతీవ్ర ఆక్షేపణీయం, అతనివ్యాఖ్యలని భారతీయ జనతా పార్టీతీవ్రంగా ఖండిస్తుంది. రేవంత్ రెడ్డి వెంటనే దేశ ప్రజలకు దేశరక్షణ దళాలకు క్షమాపణలు చెప్పాలి.భారత రక్షణ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో పాకిస్థాన్ కి తీవ్ర నష్టం జరిగిన విషయం పెద్ద సంఖ్యలో టెర్రరిస్టులు హతమవడం ప్రపంచం అంతా చూసింది కాని దేశ వ్యతిరేక బుద్ధి గల కాంగ్రెస్కి కనపడకపోవడం శోచనీయం,కాంగ్రెస్ అధిష్టానంతో పాటు రాష్ట్రస్థాయి నాయకత్వం వరకు దేశాన్ని దేశ రక్షణ దళాలను కించపరచడంపరిపాటిగా మారింది.ముస్లిం ఓటుబ్యాంకుసంతుష్టీకరణ కోసం ఇంతలా దిగజారడం దేశ ప్రజలు క్షమించరు.కాంగ్రెస్ దేశవ్యతిరేకఆలోచనలతో ప్రజా క్షేత్రంలోప్రజల ద్వారా ఎన్నిసార్లు తిరస్కరణకు గురైనా బుద్ధిమార్చుకోకపోవడం దురదృష్టకరం, రాబోయే రోజుల్లో కూడా ప్రజల ద్వారా తిరస్కరణకు గురవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్,జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, మండల నాయకులు చాటకొల్ల తిరుపతి, యువ మోర్చా మాజీ అధ్యక్షుడు పంజాల కుమార్ బీజేవైఎం నాయకుడు నూనెటి అరుణ్ కుమార్, చిట్యాల విజయ్ కుమార్,బూతు అధ్యక్షుడు కన్నూరు సాది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రవీందర్రెడ్డి



**రాయపర్తి నవంబర్ 2 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తిమండలం,మొరిపిరాల గ్రామానికి చెందిన పంగ స్వరూప, గత కొద్దిరోజుల క్రితం మరణించగా,ఆదివారం వారి చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి వెంట మండల ఎస్సి అధ్యక్షుడు చిర్ర మల్లయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఊళ్లేంగుల నర్సయ్య ,ఐ రెడ్డి ఎల్లారెడ్డి ,చేవ్వ కాశీనాదం,పాల్వంచ కోటేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, యూత్ నాయకుడు చెడుపాక రాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి లాస్య యాదవ్ను ఆశీర్వదించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, నవంబర్ 02, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పనికరా విజయ్ కుమార్ యాదవ్ కూతురు లాస్య యాదవ్ నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ కార్యక్రమంలో అది వారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, దాసరి శ్రీనివాస్, చందు లక్ష్మన్,స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ చిన్నల వనజ లక్ష్మి నారాయణ, గ్రామపార్టీ అధ్యక్షులు చిన్నల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా పీక కిరణ్



**మహాముత్తారం, నవంబర్ 2 ప్రజాజ్యోతి :** అంబేద్కర్ భవన నిర్మాణ సాధన కమిటీ అధ్యక్షులుగా పీక కిరణ్ ను ఎన్నుకున్నట్లు అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు తెలిపారు.ఆదివారం అన్ని కుల సంఘాలు, మరియు రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.ఈసమావేశంలో పలు కీలక అంశాలు చర్చించారు. మండల కేంద్రంలో డా,అంబేద్కర్ భవనానికి భూమి మరియు భవన సముదాయనికి నిధులు మంజూరుకై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించుకోవాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. కమిటీ అధ్యక్షులుగా పీక కిరణ్, ముఖ్య సలహాదారులుగా అజ్మీర పూల్ సింగ్ నాయక్, కందుగుల రాజన్న ఉపాధ్యక్షులుగా ముకులోత్ శ్రీనివాస్, రెవెల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గా లింగమళ్ళ సడవలి రావ్,అధికార ప్రతినిధిగా రామగిరి రాజు, కార్యదర్శిలుగా రామిళ్ళ సురేష్ జంగిడి శ్రీనివాస్ కోశాధికారిగా లింగమళ్ళ శంకర్,ప్రచార కార్యదర్శిగా పంగ సురేందర్ కమిటీ సభ్యులుగా వేల్పుల రావణ్,చాట్ల అంజిబాబు, పోడెం దామోదర్ పుట్టల పోచయ్యలను ఎన్నుకున్నారు.

## భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ

- శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ
- యువత అన్ని రంగాల్లో రాణించాలి: సిఐ కరుణాకర్ రావు



**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 02 :** శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర సందర్భంగా రూపొందించిన భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.గణపురం సిఐ కరుణాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ఈ ఆడియోను ఆవిష్కరించారు.తిరుమలగిరి గ్రామస్తుడైన వడాల శ్రీనివాస్ రెడ్డి ఈ భక్తి గీతాలను రచించి, స్వయంగా గానం ఆలపించడం విశేషం.వడాల బ్రదర్స్ ఆధ్వర్యంలో మొత్తం రెండు భక్తి గీతాలను స్వామివారికి సమర్పించారు. బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ,యువకులు ఏదో ఒక కలను (నైపుణ్యాన్ని) కలిగి ఉండాలని,యువత అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.భక్తి గీతాలను ఆలపించిన వడాల శ్రీనివాస్ రెడ్డికి మంచి భవిష్యత్తు ఉందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కె. రాజేష్, బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి,తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,యాత్ర మాజీ చైర్మన్లు కట్ల మధుసూదన్ రెడ్డి,రొంటాల వెంకటస్వామి,తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ సుంకరి మనోహర్,ఆలయ అర్చకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ లక్కం రాములు,రొంటాల రఘుపతి,సుంకరి శ్రీధర్, సిరంగి కిరణ్, గంగాధరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీకి మంత్రి పదవి ఇవ్వాలి

– జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి నవంబర్ 02 (ప్రజా జ్యోతి)** పార్టీ ప్రాణంగా, సిద్ధాంతాలను నమ్ముకుని కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకునిగా ఉంటున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలని ఆదివారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక దశలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఆఫర్ చేసిన పార్టీ మారకుండా,పార్టీ కోసం పని చేసిన షబ్బీర్ అలీ కి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి, మంత్రిని చేయాలని పేర్కొన్నారు. ఏ పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం తన కోన ఊపిరి వరకు పార్టీలోనే కొనసాగుతానని ఏనాడో ప్రకటించిన కాంగ్రెస్ సిద్ధాంతాలను నమ్ముకున్న నాయకుడు షబ్బీర్ అలీ అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా, పార్టీ కోసం పని చేసిన నాయకులకు తగిన పదవుల ఇచ్చి గౌరవించాలని, కష్ట కాలంలో పార్టీ కోసం ఎన్ని కష్టాలు పడ్డారో గుర్తించాలని సూచించారు. పది కాలాలపాటు పార్టీ అధికారంలో ఉండాలంటే కష్టపడిన వారిని గుర్తించాలని అధిష్టానాన్ని కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**నాగిరెడ్డిపేట్,నవంబర్02(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి 'ఆపరేషన్ సిందూర్'ను అపహాస్యం చేసే విధంగా మాట్లాడారని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నాగిరెడ్డిపేట్ బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి ఆపరేషన్ సింధూర్ అపహాస్యం పాలు చేసే విధంగా పాకిస్తాన్ పై బాంబులేసే దమ్ము లేని బిజెపి జూబ్లీహిల్స్ ఎన్నికలలో ఓటర్ వార్మింగ్ బాంబ్ నిర్వహిస్తారా అని చెప్పి పాకిస్తాన్ కు మద్దతు ఇచ్చే విధంగా మాట్లాడుతూ ఈ దేశ సమగ్రతను సైనికులను కించపరిచే విధంగా ఒక సీఎం మాట్లాడటం రాష్ట్ర ప్రజలకి సిగ్గుచేటని,ఓట్ల కోసం దేశ సైనికుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దేశ సైనికులకు,ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేని యెడల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సీఎం ఇంటిని మరియు క్యాంప్ ఆఫీసును ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల హన్మాండ్లు,కిషన్,బీజేవైఎం మండల అధ్యక్షులు రాజా గౌడ్,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు,నాయకులు నరేందర్ రెడ్డి. విష్ణు,గోపాల్,విజయ్ గౌడ్,అనిల్ రెడ్డి,రాజు,సిద్ధి రాములు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



**సదాశివనగర్ నవంబర్ 2 (ప్రజాజ్యోతి)** జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం బీజేపీ జిల్లా శాఖ పిలుపు మేరకు సదాశివ నగర్ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఆర్మీ జవాన్లకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే తర్వాత జరగబోయే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ పదాధికారులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పై అనుచిత వ్యాఖ్యలకు సీఎం చిత్రపటం దహనం





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 1. (ప్రజాజ్యోతి)** నిరసనగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం రేవంత్ రెడ్డి చిత్రపటం దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాల పాలనలో ఒక్క మంచి పని చేయకపోవడంతో ఓటు అడిగే మొఖం లేక రాష్ట్ర ముఖ్య మంత్రి సైనికులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆపరేషన్ సింధూర్ నీ అవమానిస్తూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సమంజసం కాదు అని, జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి బీజేపీ పై, కేంద్ర మంత్రులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లోకి సరిహద్దు వివాదాలను, సైనికులను తీసుకు రావద్దు అని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన హామీ నీ ఒక్కటి నెరవేర్చలేదని అలాంటి కాంగ్రెస్ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆపసోపాలు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలు
# పక్కనపెట్టిన కొనుగోలు కేంద్రాలు



**ఇందల్వాయి నవంబర్. 2** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా నాయకులు సాయ గౌడ్ అనంతరం ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలిసిపిఐ పార్టీ జిల్లా నాయకులు సిహెచ్ సాయ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఆదేశాలను పక్కనపెట్టిన కొనుగోలు కేంద్రాల్లో తూకంలో మోసాలు జరుగుతున్నట్టు ఆయన స్పష్టం చేశారు ఓవైపు వర్షాల వల్ల నష్టపోతున్న రైతు మరోవైపు తూకాలల్లో మోసం చేస్తున్న దళారులు ఏ వైపున చూసినా రైతే నష్టపోతున్నాడు తప్ప రైతు లాభపడిన రోజు లేదు నష్టపోయిన వరి పొలాలకు ఒక ఎకరానా 50 వేల రూపాయలు చొప్పున రైతులకు మొక్కజొన్న పత్తి మినుములు పెసర్లు పంటలకు కూడా ఎకరానా 30000 రూపాయలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎక్కడైనా సహకార సంఘాలు గాని సొసైటీ ద్వారా గాని రైతులు నష్టపోకుండా చూసుకోవాలని సాయ గౌడ్ డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రాంబాబు, గొల్ల శ్రీనివాస్ సాయిలు, మీనా, పుష్ప, నరసయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వీర భద్రశ్వరాలయంలో
# సామూహిక సత్య నారాయణ వ్రతలు



**సదాశివనగర్ నవంబర్ 2 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామం లోని శ్రీ వీరభద్రేశ్వరాలయంలో నవంబర్ 5 బుధవారం నుండి సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు శివ స్వామి తెలిపారు. ఉదయం 10:30 నుండి వ్రతాలను సిద్ధం చేసుకోవాలని పూజ అనంతరం భక్తులకు శివ సదన్ లలో అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు. వ్రతలలో పాల్గొనే భక్తులు ఒకరోజు ముందే తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## గాంధారి మండలంలో
# భారీ వర్షం: రైతుల ఆవేదన





**గాంధారి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంతో పాటు గుర్జల్, వంద్రికల్, తిమ్మాపూర్, పోతంగల్, వెంకటాపూర్, ముదేల్లి, సర్వపూర్, గౌరారం, మొండిసడక్ తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా రహదారులు చెరువుల్లా మారగా, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రైతులు అత్యవసరంగా పొలాల వద్దకు చేరుకొని ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి రక్షించే ప్రయత్నం చేశారు. ఇప్పటికే గత వర్షాలతోనే ధాన్యం తడవడంతో మొలకలు రావడం ప్రారంభమైందని, ఇలాంటి వాతావరణం కొనసాగితే తీవ్ర నష్టాలు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉద్యమకారుని
# పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**సదాశివనగర్ నవంబర్ 2 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం వజ్జాపల్లి గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు గాదేపల్లి శివరాజు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, బి ఆర్ ఎస్ నాయకులు పరామర్శించారు. గత కొన్ని రోజులుగా గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న శివరాజును పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ రోజుల్లో గుండెకు సంబంధించిన వ్యాధులు రావడం సాధారణమేనని ఎలాంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదని కుటుంబ సభ్యులకు వివరించారు. మాజీ జెడ్పిటిసి వెంటా ధర్మరావుపేట సురేష్, యూత్ నాయకుడు శివకుమార్, గొల్ల మల్లయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## సలహాదారులుగా నియమితులైన
# సుదర్శన్ రెడ్డిని కలిసిన రోహిత్ గౌడ్



**ఇందల్వాయి. నవంబర్. 2.** ఇందల్వాయి మండలంలోని డోనకల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు రోహిత్ గౌడ్ ఈరోజు. సుదర్శన్ రెడ్డి తన నివాసంలో క్యాబినెట్ హోదా దక్కినందుకు. ముఖ్యమంత్రి సలహాదారులుగా నియమితులైనందుకు తన నివాసంలో కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి యువత ముందుకు రావాలని. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పనులను చూసి. తమ విలువైన సమయాన్ని వృధా కానీయకుండా. కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి. రోహిత్ గౌడ్. బాలు.మహిపాల్ నాయక్ పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో
# పాల్గొన్న మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి





**ఇందల్వాయి, నవంబర్ 02,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి హైదరాబాదులోని జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున సీ. ఏం రేవంత్ రెడ్డి గారి ప్రచార రోడ్ షో లో ఎర్రగడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారంలో పాల్గొన్న ఇందల్వాయి మండలానికి చెందిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ గారు భారీ మెజారిటీతో గెలుస్తున్నట్లు ఆయన ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ నాయక్, రోహిత్ గౌడ్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ బీమా అమలు అమలు చేయాలి



**ప్రజా జ్యోతి నవంబర్ 2 నిజామాబాద్ జిల్లా** అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చారి విశ్వకర్మ బీమా అమలు. అమలు చేయాలి ఇటీవల విశ్వబ్రాహ్మణుల వరస ఆత్మహత్యలు.. కలవర పాటకు గురిచేస్తున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన ముండరాయి సత్యం.. మెదక్ జిల్లాకు చెందిన లష్కరి నరేష్ చారి.. వీరు మాత్రమే కాదు ఇంకా బయటకు రాని అప్పుల బాధతో ఎన్నో కుటుంబాలు ఆత్మహత్యలు.. విశ్వబ్రాహ్మణ చేతి కుల వృత్తులైన.. కమ్మరి.. వడ్రంగి. స్వర్ణకార. కంచరి. శిలాశిల్పం.. సంప్రదాయ కులవృత్తులపై ఆధారపడుతున్న వారికి విశ్వకర్మ భీమా పథకాన్ని అమలు చేయాలి.. కార్పొరేట్ వ్యవస్థ మల్టీ బ్రాండెడ్ కంపెనీలు.. కులవృత్తులు చేతి వృత్తులను జీవనోపాధి కొల్లగొడుతూ విశ్వబ్రాహ్మణులను జీవితాలని అగమ్య గోచరంగా ఆగమాగం చేసి ఉపాధి లేకుండా చేసి బ్రతుకులను ఆగం చేసినాయి... ప్రస్తుత కాలానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడానికి ఆర్థిక స్తోమత లేక వారితో పోటీ పడలేక కుటుంబాలతో సహా ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు అనేకం... ప్రభుత్వాలు విశ్వకర్మల జాతినీ చిన్నచూపు చూడడం మానుకోవాలి.. చనిపోయిన విశ్వబ్రాహ్మణులకు విశ్వకర్మ భీమా కచ్చితంగా అమలు చేయాలి.. అలాగే విశ్వకర్మలకు ₹5000 పెన్షన్ ఇవ్వాలి.. విశ్వకర్మ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా మా విశ్వబ్రాహ్మణులకు చేయుత అందించి ఆర్థిక సహాయం అందించాలి... ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలాఆర్థిక తోడ్పాటు అందించి విశ్వబ్రాహ్మణులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం.. అలాగే విశ్వబ్రాహ్మణుల అన్ని సంఘాలు ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మన హక్కులు సాధించే వరకు కలిసి ముందుకు నడిచి మన సంప్రదాయ వృత్తిని కాపాడుకొని అలాగే విశ్వబ్రాహ్మణ కులాలకు చేదోడువాదోడుగా ఉండి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని అలాగే... ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం..

# జూబ్లీహిల్స్ ప్రచారం చేస్తున్న డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి



**నిజాంబాద్ రూరల్: నవంబర్, 2 (ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్న రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులుహైదరాబాద్ జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో నిజామాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశానుసారంతో 364 బూతుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి భూత్ ఇన్చార్జి సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారాం రవి. ఈ ప్రచార కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి గొల్ల ఎర్రన్న, చిన్న వాల్గోట్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్ లో ప్రచారం చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరబోతోంది

– ప్రజలే కాంగ్రెస్ విజయం ఖాయం చేస్తున్నారు
– రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 2 (ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఘోష వినిపిస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శారది సొసైటీ, జనప్రియ కాలనీ, ప్రభాత్ నగర్ ప్రాంతాల్లో ఆయన ప్రజలతో భేటీ అవుతూ, ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి గల్లీ ప్రతివాడలో కాంగ్రెస్ వాతావరణ నెలకొంది ప్రజలంతా మార్పు కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ లో భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో పాటు ఈ ప్రచారంలో నిజామాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, మోపాల్ మండల అధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపి, యూత్ నాయకులు ఉమ్మాజి నరేష్, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ సాయిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మోహన్, మాజీ సర్పంచులు భాగరెడ్డి, జనార్ధన్, చిన్న సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్, యువ నాయకుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక
# ప్రచారంలో పాల్గొన్న మునిపల్లి సాయరెడ్డి



**జక్రాన్‌పల్లి , అక్టోబర్ 2 ప్రజా జ్యోతి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో భాగంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశానుసారం జక్రాన్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ %ఇజమీా% చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి, ఆదివారం, ఎర్రగడ్డ డివిజన్, మోతి నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న, మాజీ సర్పంచ్ చిన్న సాయ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ



**కొండపాక, నవంబర్ 2: (ప్రజా జ్యోతి)** కొండపాకలోని ఆనంద నిలయం బాలసదనలో విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు విష్ణువర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ యూత్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముదుగంటి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు బాలసదనంలో బాలల మధ్య జరుపుకున్నాడు. ఈ కార్యక్రమానికి బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర స్థాయి సిల్వర్%-%గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. విష్ణువర్ధన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో యువతను ముందుకు నడిపించిన నాయకుడని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రమాదేవి, తాళ్లపల్లి వెంకటలక్ష్మి, ఎద్దు మమత, టీచర్లు అశోక్, పాండురంగం రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

– ఆదివారం సందర్భంగా వేలాది భక్తుల రద్దీ – స్వామివారి దర్శనార్థం భక్తుల ఉత్సాహం





**కొమురవెల్లి, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజామునే భక్తులు పెద్ద సంఖ్యలో కోనేటి స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనార్థం క్యూ లైన్లలో నిలబడ్డారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు రాత్రి ఆలయ ప్రాంగణంలో బస చేసి, ఉదయాన్నే మల్లన్న స్వామి మమ్మేలు అంటూ భక్తి భావంతో స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. మొక్కుబడిగా పలువురు భక్తులు అభిషేకాలు, అర్చనలు, కేశఖండనాలు నిర్వహించారు. ముఖ మండపంలో గంగరేణు చెట్టు కింద పట్నాలు వేసుకుని తమ మనోకామనలు వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టారు. ఆదివారం రోజున సుమారు 15 వేల నుండి 20 వేల మంది భక్తులు మల్లన్న స్వామిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

## చేతికందిన పంట వర్షార్పణం

– కల్లాల్లో మొలకెత్తుతున్న ధాన్యం – కళ్లల్లోని ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి





**కొండపాక నవంబర్ 2 (ప్రజా జ్యోతి )** కొండపాక, కుకునూరు, పెల్లి మండలాల పరిధిలో భారీ వర్షాల ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న నిరవధిక వర్షాలకు కోతకు వచ్చిన వరిసెలు పొలాల్లోనే మొలకెత్తుతున్నాయి. కల్లాలలో నిల్వ ఉంచిన ధాన్యం కూడా తడిసి మొలకెత్తిపోతోంది. పిఎసిఎస్, ఐకెపి సెంటర్ల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిన ధాన్యాన్ని ఇప్పటికీ మిల్లులకు తరలించకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పది రోజుల క్రితమే అధికారికంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ, ఇప్పటివరకు ధాన్యం తరలింపు జరగలేదని రైతులు ఆరోపిస్తున్నారు. రోజు రోజుకూ కురుస్తున్న వర్షాల కారణంగా పంట పొలాల్లో ఉన్న పైరు కుళ్ళిపోవడంతో పాటు కల్లాలలో ఉన్న ధాన్యం మొలకెత్తిపోవడం రైతులకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని మిగులుస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని కళ్లల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని వారు కోరుతున్నారు.

## యాదవుల ఐక్యతకు సదర్ దోహదం

– ప్రముఖ వ్యాపారవేత్త – వంగ రాజేశ్వర్ రెడ్డి









**సిద్దిపేట,నవంబర్ 02(ప్రజాజ్యోతి):-** యాదవుల ఐక్యతకు సదర్ దోహదం చేస్తుందని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని నాసర్ పురా బాల హనుమాన్ దేవాలయ సమీపంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంఘం ప్రతినిధులు కపిల్ యాదవ్, సాగర్ యాదవ్ ఆహ్వానం మేరకు సదర్ వేడుకల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సోదరుల ఖదర్ సదర్ పండగ అన్నారు. యాదవుల ఐక్యతకు నిదర్శనం సదర్ సమ్మేళనం అని, పండుగ యాదవ సమాజం ఎప్పటికప్పుడు ఐక్యతా బలం ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. మన ఆచారాలు సంప్రదాయాలు మన గౌరవానికి ప్రతీకలని, యువత సామాజిక సేవలో ముందుండాలని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తన వంతు పాత్ర పోషించాలని అన్నారు. సమాజ ఐక్యతే అందరికీ బలమైన శక్తి అవుతుందన్నారు. సదర్ సయ్యాటలో దున్నపోతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాలు, యువత, మహిళలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు వీరభద్ర ఆలయంలో కార్తీకం ప్రత్యేక పూజలు

– కమిటీ అధ్యక్షులు ఆర్ ఆనంద్









**కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 2:** త్రిలోకాధిపతి బోలా శంకరుని జటాజూటం నుండి ఉద్భవించిన భద్రకాళి సమేత వీరభద్రుని ఆలయ సన్నిధిలో కార్తీక మాసం పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు భక్తులు చేపడతారు. పాలక మండలి మరియు ఆలయ పూజారి సంగమేశ్వరప్ప, మహేశ్వరప్ప, యోగేశ్వరప్ప ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నుండి స్వామివారికి అర్చన అభిషేకాలతో పాటు దీపారాధన ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు ర్యాగల్ల ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహణలో భాగంగా ఈ సంవత్సరం కూడా కార్తిక మాసంలో పరమశివునికి పరవశంతో అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం వలన స్వామివారి కృపతో కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఎంతో విశిష్టత మహిమగల చరిత్ర, పురాతన దేవాలయం వీరభద్ర ఆలయ కమిటీ సభ్యులచే ఆలయానికి మరమ్మత్తులు చేపట్టడం వల్ల కొత్త కల సంతరించుకుందన్నారు. ఆలయంలో శివునికి వీరభద్ర స్వామికి ఆలయ పూజారి మహేష్ మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా పూజలు నిర్వహిస్తారు. అంతేకాక " కార్తీక మాసంలో ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు ఉదయం నుండే స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ " మహోన్నతమైన కార్యక్రమాలకు మండలంలోని భక్తులు అధిక " సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులై విజయవంతం చేయాలని వీరభద్ర కమిటీ కొల్చారం పక్షాన ఆనంద్ కోరారు.

### దళిత బహుజన ఉద్యమ
## నాయకుడు ఎల్లయ్యకు మాతృవియోగం

– పరామర్శించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్పాల ప్రకాష్



**హుస్నాబాద్, నవంబర్ 02 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండల పోతారం గ్రామానికి చెందిన దళిత బహుజన ఉద్యమకారుడు డీఎస్పీ మండల అధ్యక్షులు దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన చెంచల ఎల్లయ్య తల్లి చెంచల ఎంకమ్మ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్పాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, తందూరి ఎల్లన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, మాజీ ఎంపిటిసి సిద్దిపేట జిల్లా తెలంగాణ అంబేద్కర్ సంఘం కార్యదర్శి మేక రమేష్, సీనియర్ బహుజన నాయకుడు పొన్నాల వినోద్ కుమార్, మట్టెల రాకేష్, చెంచాల శ్రీనివాస్, రాజు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా మాత సేవలో రవీందర్ గౌడ్ దంపతులు



**దుబ్బాక,నవంబర్ 02(ప్రజాజ్యోతి):-** దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి శ్రీ రేణుకా మాత అమ్మవారిని ఆదివారం నాడు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు సిద్దిపేట కోర్టు హెూంగార్డు రవీందర్ గౌడ్ దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రతి యేడు దేవాలయానికి కుటుంబ సమేతంగా హాజరై మొక్కులు చెల్లించుకుంటామన్నారు. అదే విధంగా మా ఇంటి దేవత అయిన ఎల్లమ్మ తల్లి దయవల్ల మా కుటుంబం అన్ని విధాల అష్ట ఐశ్వర్యాలతో విరాజిల్లుతుందని, అమ్మవారి దర్శనం దైవంగా భావిస్తామన్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన రవీందర్ గౌడ్ దంపతులను శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేసి అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, కోశాధికారి కొంద్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు బీభత్సం.. రెండు కార్లు ధ్వంసం



**కొండపాక: నవంబర్ 2( ప్రజా జ్యోతి)** రాజీవ్ రహదారి పై ఆర్టీసీ బస్సు సృష్టించిన ప్రమాదంలో రెండు కార్లు ధ్వంసం కాక ఇద్దరికి స్వల్ప గాయలైన ఘటన సిద్ధిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రం లో చోటు చేసుకుంది. కుకునూరుపల్లి ఎస్ఐ పి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళ్తుండుగా మార్గమధ్యలో కుకునూర్ పల్లి మండల కేంద్రంలోని రాజీవ్ రహదారిపై ముందు వెళ్తున్న వాహనం ను ఓవర్టేక్ చేయబోయి ముందు వెళ్తున్న కారు ను ఢీకోట్టడంతో ఆ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగివున్న మరో కారును ఢీకొట్టింది. ఈ ఘటన లో కార్లు ధ్వంసం కాగ కారులో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలై తృటిలో పేను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదానికి కారణం అయిన ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని పోలీసులు తెలిపారు.

## సత్యనారాయణ మృతి బాధాకరం

– ఆయన లేని లోటు తీర్చలేనిది
– హరీష్‌రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి – బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి



**కొండాపూర్ ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మృతి బాధాకరమని కొండాపూర్ మండల పరిధిలోని తోగర్ పల్లి గ్రామ బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో సత్యనారాయణ రావు మృతిచెందిన విషయం విధితమే. ఈ విషయాన్ని తెలుసుకున్న రవి అధికారం ఎమ్మెల్యే హరీష్ రావు సొంత నివాసానికి చేరుకొని సత్యనారాయణ రావు చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణరావు లేని లోటు ఎవరు తీర్చలేనిదని అన్నారు. భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ కుటుంబంలో ఉన్న అందరికీ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించారు.

## అరెస్టులతో ఉద్యమం ఆపలేరు

– రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అనుచిత వ్యాఖ్యలు బాధాకరం
– అరుంరాజ్ శేరికర్ బీజేపీ



**నారాయణఖేడ్ నవంబర్ 2 (ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద బీజేపీ పార్టీ పైనా అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీజేపీ కార్యకర్తలను సిర్గాపూర్ పోలీసులు అరెస్ట్ చేయడం బాధాకరమని భాజపా సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అరుణ్‌రాజ్ శేరికార్, ఆదివారం తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి మరో ఉద్యమానికి సిద్ధమవుతామని తెలిపారు. ఉద్యమాలతోనే హక్కులు సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పటేల్, యూత్ అధ్యక్షుడు యాదగిరి, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు గైని రాజు, యువజన ప్రధాన కార్యదర్శి బిక్షపతి పాల్గొన్నారు.

### దేశ రక్షణ వ్యవస్థను
## అవమానించేలా సీఎం మాటలు

– తీవ్రంగా ఖండించిన బిజెపి శ్రేణులు
– క్షమాపణలు చెప్పాలంటూ సీఎం దిష్టిబొమ్మ దహనానికి విఫలయత్నం
– అడ్డుకున్న పోలీసులు





**అందోలు, నవంబర్02 (ప్రజాజ్యోతి):** దేశ రక్షణ వ్యవస్థ ను అవమానించేలా రాష్ట్ర సీఎం మాట్లాడడాన్ని బిజెపి శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. ఆందోలు మండల పరిధిలోని నేరడి గుంట ఎక్స్ రోడ్డు వద్ద బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. నిరసనలో భాగంగా సీఎం దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేయకుండా అడ్డుకున్నారు. ఈ విషయమై మాజీ మండలాధ్యక్షులు శివచందర్ మాట్లాడుతూ.. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి కేవలం ఒక ఉపఎన్నిక కోసం, ఓ వర్గం ఓట్లను ఆకర్షించేందుకు పాకిస్తాన్ కు అనుగుణంగా మాట్లాడడం హేయమైన చర్య అన్నారు. సీఎం కుర్చీ గౌరవప్రదమైనదని ఆ కుర్చీలో కూర్చున్న వ్యక్తి హుందాగా, రాష్ట్రా గౌరవాన్ని పెంచేలా వ్యవహరించాలన్నారు. ఢిల్లీకి ఎదగాలనుకునే వ్యక్తి గల్లి స్థాయిలో మాట్లాడడాన్ని రాష్ట్ర ప్రజలు హర్షించారన్నారు. సీఎం కూర్చి కనీస మర్యాదను పాటించని రేవంత్ రెడ్డి సంకుచిత వాక్యలను భారతీయ జనతా పార్టీ అందోల్ మండల శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దేశ రక్షణ వ్యవస్థను అవమానించేలా సీఎం మాట్లాడిన మాటలను జాతీయ భావాలు గల ఏ ముస్లిం సోదరుడు కూడా హర్షించరని అన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని ప్రజలకు గతంలో ఏం చేసామో.. భవిష్యత్తులో ఇంకా ఏం చేస్తామో చెప్పుకోవాలన్నారు. కానీ భారతీయుల మనోభావాలను దెబ్బతీసేలా ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడడం సబబు కాదన్నారు. 140కోట్ల భారతీయుల భద్రతను శంకించేలా పిచ్చి మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి భేషరతుగా వారి మాటలను వెనక్కి తీసుకోవాలని, తక్షణమే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నవాబు గారి భూమయ్య, మాజీ మండలాధ్యక్షుడు మహేందర్, సీనియర్ నాయకులు నందకుమార్, నర్సింలు, రాకేష్, నాగభూషణం, కిష్టయ్య, భోజయ్య, గోపాల్, శ్రీను, రమేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని రక్షించాలి

- అధికారులే మద్దతిస్తే ఎలా!
- ఎవాక్యూ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- సిపిఎం ప్రజాసంఘాల డిమాండ్



**తాండూరు నవంబర్ 2 ప్రజాజ్యోతి :** తాండ్రు పట్టణంలోని కోట్ల విలువైన స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసుకున్న అధికారులు పట్టించుకోరా అంటూ సిపిఎం ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలో సిపిఎం,కెవిపిఎస్, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి కౌంటర్ ఇన్చార్జి సాధిక్,ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య లు మాట్లాడుతూ తాండూరు పట్టణం వినాయక చౌక్ లో గల ఎవాక్యూ (ప్రాపర్టీ ) స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సింది పోయి ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు అక్రమంగ తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని విమర్శించారు. ఇట్టి విషయాన్నీ సబ్ రిజిస్టర్,హౌస్ నంబర్ అలార్ట్ చేసిన అధికారులు, అసెస్మెంట్ చేసిన ఆర్డిఓ, తాండూరు మున్సిపల్ అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూకబ్జాలను ప్రోత్సహించి అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసిన అప్పటి తాండూర్ ఆర్డిఓ (ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ), సబ్ రిజిస్టర్,తహసీల్దార్ లపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికార పార్టీ అండ దండాలతోనే భూ కబ్జాదారులు రెచ్చిపోయి కోట్ల విలువ చేసిన ప్రభుత్వం భూములను అక్రమ పద్ధతిలో సొంతం చేసుకునే పనిలో పడ్డారని గుర్తు చేశారు. ఇట్టి విషయాన్నీ హైడ్రా కమిషన్, జిల్లా కలెక్టర్, మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. పేదలకు ఇండ్ల స్థలాలకు భూములు కేటాయించమంటే పేదలు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుంటే అక్రమ కేసులు పెట్టిన అధికారులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, కేవీపీస్ నాయకులు నెత్తి.నర్సింలు, పల్లె శ్రీనివాస్ కృష్ణ ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్లలో దారుణం..

భార్య, కూతురు, వదిన సహా ముగ్గురిని చంపి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి





**పరిగి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో మూడు హత్యలతో విషాదం నెలకొన్నది. కుల్కచర్లలో కుటుంబ కలహాల కారణంగా ఆదివారం ఉదయం వేపురి యాదయ్య అనే వ్యక్తి తన భార్య అలివేలు (31), ఇద్దరు కూతుర్లు అపర్ణ (13), శ్రావణి (10), వదిన హనుమమ్మ (40) మీద కత్తితో దాడి చేసి అనంతరం తానూ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దాడిలో పెద్ద కూతురు అపర్ణ తప్పించుకోగా మిగతా ముగ్గురు మరణించారు. ఈ దాడి నుండి తప్పించుకున్న పెద్ద కూతురు అపర్ణ తెలిపిన వివరాల ప్రకారం భార్య భర్తలు నిత్యం గొడవ పడేవారని రాత్రి కూడా గొడవ పడ్డారని, వారి వదిన అయిన హన్మమ్మను సర్ది చెప్పేందుకు భార్య అలవేలు ఊరి నుండి పిలిచిందని అపర్ణ తెలిపింది. రాత్రి



అందరూ పడుకున్నాక తెల్లవారు జామున మొదట యాదయ్య వదిన హన్మమ్మపై కొడవలితో దాడి చేస్తుండగా భార్య అలవేలు అడ్డు పడడంతో ఆమెపై కూడా దాడి చేసి ఇద్దరిని హత్య చేశాడని తెలిపింది. ఆ తర్వాత మానవత్వం గుర్తు కొచ్చిన యాదయ్య తన సొంత పిల్లలపై ప్రేమ నటిం చినట్టు తెలుస్తోంది. అందరూ చనిపోయక మీరు ఎలా బతుకుతారు అని మొదట చిన్న కూతురు శ్రావణిపై దాడి చేసి హత్య చేశాడని, అనంతరం తనపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తుండగా తలుపు గడియ తీసి బయటకు పారిపోయి పక్కింటి వారికి హత్యల విషయం చెప్పానని అపర్ణ





తెలిపింది. అపర్ణ స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారని, చికిత్స కోసం అపర్ణ పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారని తెలిపింది.

# ఎన్కతలలో రుద్ర మైసమ్మ తల్లిని కూల్చివేస్తే ఇక ఉద్యమమే

- మైసమ్మ ఆలయాన్ని రక్షించుకుందాం
- ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం రైతుల భూములను స్వాధీనం
- ఎన్కతల గ్రామ రైతులను నమ్మించి మోసం చేసిన అధికారులు
- బజరంగ్దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాం





**మోమిన్ పెట్ నవంబర్ 2 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో మాదిగోని గుట్ట ప్రాచీన మైన గుడి చరిత్ర పరిసర ప్రాంత ప్రజలు కార్యకర్తలు హిందూ బంధువులు బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరాంతో కలసి వచ్చి గుడి చరిత్ర వివరంగా వారికి జరిగిన అన్యాయాలను వివరించారు. సమాజానికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాదిగోనీ గుట్టలో రుద్ర మైసమ్మతల్లీ చాలా పవిత్రమైన దేవస్థానం కూల్చడం కుట్ర చేస్తే ఇక ఉద్యమమే అని అన్నారు. అభివృద్ధి పేరుతో మైసమ్మ ఆలయాన్ని కూల్చివేస్తామనడం సరైనది కాదని టీజీఐఐసీ అధికారులు కూల్చివేతకు గురి చేస్తే బజరంగదళ్ ఎట్టి పరిస్థితుల్లోనైనా పోరడడానికి సిద్దంగా ఉన్నాం అని హెచ్చరించారు. 198 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనాదిగా మైసమ్మ గుడి ఉందన్నారు. ఇక్కడ కొలువైన మైసమ్మ తల్లిని తరాలుగా కొలుస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూమిని రైతులకు కేటాయించడంతో దశాబ్దాలుగా గ్రామ రైతులు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల పారిశ్రామిక అభివృద్ధి కోసం ఈ భూమిని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంనికి సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. కాగా పరిశ్రమల అభివృద్ధి కోసం పనులు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మైసమ్మ గుడిని తొలగించేందుకు ఐఐసి అధికారులు సిద్ధమయ్యారని అన్నారు. తరాలుగా తాము కొలుస్తున్న అమ్మవారి గుడిని తొలగించడం సరైనది కాదని ఐఐసీ అధికారులకు పనులు నిలిపివేయవలసిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా గుడికి కేటాయించిన 11 ఎకరాల భూమిని భూమి పోయిన రైతులకు ప్రతి ఇంట్లో ఒక జాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జి శివరాజ్ ప్రధాన కార్యదర్శి మాధవి కార్యదర్శి లక్ష్మయ్య సోషల్ మీడియా ఇన్చార్జి రాఘవేందర్ మీడియా ఇన్చార్జి మోహన్ రెడ్డి విజయలక్ష్మి పట్టణ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి కొండల్ రెడ్డి శ్రీనివాస్ శ్రీకాంత్ ఎన్కతల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం

- హైడ్రా అధికారులకు పేదల నిర్మాణాలే గుర్తొస్తాయా?
- పెద్దలు నిర్మిస్తే వారి జోలికి వెళ్ళారా?
- నిబంధనలకు విరుద్ధంగా మూసిలో నిర్మిస్తున్న శ్రీ ఆదిత్య కన్స్ట్రక్షన్ హైడ్రాకు కనిపించదా?
- ప్రభుత్వానికి అనుకూలంగా హైడ్రా పని చేస్తుంది
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- నార్సింగి సర్కిల్ వద్ద మూసీ రివర్ బెడ్లో నిర్మిస్తున్న శ్రీ ఆదిత్య కన్స్ట్రక్షన్‌ను పరిశీలించి, ఆందోళన
- మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ స్థానిక నాయకులు





**రాజేంద్రనగర్, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :** హైడ్రా పేరుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తుందని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నార్సింగి సర్కిల్ మూసి రివర్ బెడ్ పై నిర్మిస్తున్న శ్రీ ఆదిత్య కన్స్ట్రక్షన్ ను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించి, నిబంధన విరుద్ధంగా నిర్మిస్తున్న శ్రీ ఆదిత్య కన్స్ట్రక్షన్ వద్ద ప్లే కార్డ్స్ లతో ఆందోళన చేసి, పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాను తీసుకువచ్చి పేద ప్రజలు ఉండడానికి నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేసి వారి జీవితాలను రోడ్డున పడేశారన్నారు. హైడ్రాకు పేదలే గుర్తుకొస్తున్నారా అని ప్రశ్నించారు. మూసిలలో చెరువులలో పెద్దపెద్ద నాయకులు బడా బిల్డర్ నిర్మిస్తుంటే అది హైడ్రా సంస్థకు కనిపించట్లేదా అన్నారు. పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయంలా హైడ్రా పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తుందన్నారు వారికి అవసరం ఉన్నప్పుడల్లా హైడ్రా పనిచేస్తుంది, వారికి అవసరం లేనప్పుడు హైడ్రా పని చేయదు అన్నారు. ఇటీవల గండిపేట్ జలాశయం పూర్తిగా నిండడంతో గేటు ఎత్తితే భారీగా మూసిలో వరద వచ్చినప్పుడు నార్సింగి సర్కిల్ పక్కన మూసి వద్దున నిర్మించిన శ్రీ ఆదిత్య కన్స్ట్రక్షన్



లోకి ఏ విధంగా వరద వచ్చిందో స్థానిక ప్రజలే కాకుండా రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు. ఎక్కడైనా ఉండడానికి ఇల్లు కట్టుకుంటే కనీసం ఇంట్లో ఉన్న సామాన్లు తీసుకుంటామన్న కనికరం లేకుండా కూల్చివేసే హైడ్రా అధికారులకు నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ శ్రీ ఆదిత్య కన్స్ట్రక్షన్ నిర్మాణం కొనసాగుతుంటే కనిపించడం లేదని ప్రశ్నించారు. హైడ్రా అధికారులకు తమను అడిగి అక్కే లేదని రీతిలో శ్రీ ఆదిత్య కన్స్ట్రక్షన్ నిర్మాణదారులు పేపర్ స్టేట్మెంట్లు ఇస్తున్నారు. అంటే వారికి పెద్దల అండ ఏ రీతిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇప్పటికైనా హైడ్రాధికారులు, ప్రభుత్వం నిష్పక్షపాతంగా పనిచేసి మూసి రివర్ బెడ్లో నిర్మిస్తున్న శ్రీ ఆదిత్య కన్స్ట్రక్షన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు ముక్తార్, లక్ష్మి, ప్రభాకర్, సంతోష్, మహేందర్, దర్శన్, మహమ్మద్, సత్తార్, అసద్ ఖాన్, శ్రీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్, సాయి, సంతోష్ గౌడ్, ప్రియదర్శిని, జయమ్మ, ఇర్ఫాన్, చిరంజీవి, సంతోష్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు శ్రీ చైతన్య పాఠశాలలో వేలపాల లేని తరగతులు

- ర్యాంకుల కోసం విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్న యాజమాన్యం - విద్యార్థి సంఘాల మండిపాటు






**తాండూరు నవంబర్ 2 ప్రజాజ్యోతి :** తాండూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల రెండో బ్రాంచిలో వేలపల లేని తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులపై భారం పెంచుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ రహస్యంగా తరగతులు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించిన శ్రీ చైతన్య పాఠశాల నుండి ఎలాంటి స్పందన రాలేదని చెప్పారు. విద్యార్థులకు విరామము లేని తరగతులు నిర్వహిస్తే మానసిక రోదనకు గురవుతారని గుర్తు చేశారు. కేవలం ర్యాంకులు సాధించడం కోసం విద్యార్థులపై భారం పెంచుతూ సమయం సందర్భం లేకుండా విద్యాశాఖ నియమాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే విద్యాశాఖ ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# రోడ్డు మరమ్మతులు త్వరగా చేపట్టండి

- ప్రజలకు ఇబ్బందులు కాకుండా పనులు పూర్తి చేస్తాం - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- భారీ వర్షాలకు ధ్వంసమైన హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







**రాజేంద్రనగర్, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :** ప్రజలకు వాహనదాలకు ఇబ్బంది కాకుండా రోడ్డు మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులకు ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో ఆ వరద నీటికి హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ లో ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోవడంతో దానిని ఆదివారం హెచ్ఎండిఏ, మున్సిపల్ సంబంధిత అధికారులతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించి పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇంకా నియోజకవర్గంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లలకు సంబంధించిన వివరాలు అధికారుల వద్ద తీసుకొని దశలవారీగా మరమతు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బండ్లగూడ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు సురేష్ గౌడ్,సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- ప్రజా ప్రభుత్వం అందజేస్తున్న సీఎంఆర్ఎఫ్ పేదలకు ఎంతో మేలు చేస్తుంది
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి నవంబర్02 (ప్రజాజ్యోతి) :** పేద ప్రజలకు కార్పొరేట్ ఆస్పత్రి తరహాలో వైద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా వారికి బరోస కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామానికి చెందిన బోచుపల్లి ప్రకాశ్‌కి సీఎంఆర్ఎఫ్ నుండి రూ.60వేల రూపాయల చెక్కు మంజూరు చేయబడింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం వారి నివాసంలో లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంగా మారిందని ప్రజారోగ్య పరిరక్షణే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు.పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం అవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అచ్చిరెడ్డి,దొండేటి యలమంద రెడ్డి,రబ్బాని,రామచంద్రయ్య,పెంటయ్య,చెన్నయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాను ఆశీర్వదించండి - గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ లో ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎలక్షన్ ఆఫీసర్ శంభు ప్రసాద్ విజయసేనారెడ్డి చంద్రు నాయక్ సమక్షంలో ఆదివారం రోజు గోపాల్ ముదిరాజ్ కాలనీ ప్రెసిడెంట్ గా పోటీ చేయనున్నారు నేడు ప్యానల్ నామినేషన్ వేయడం జరిగింది 9వ తారీకునాడు ఎన్నికలు నిర్వహించనున్నారు కాబట్టి మాధవ నగర్ కాలనీవాసులు అందరు ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు ఎన్నికలు నిర్వహించబడును కావున కాలనీ వాసులు మీ అమూల్యమైన ఓటు గోపాల్ ముదిరాజ్ వర్గీయులకి కి ఓటు వేసి గెలిపించగలరని కాలనీ సభ్యులందరినీ మనసారా కోరుకుంటున్నాను మరియు ఈ యొక్క వర్గ సభ్యులు లక్ష్మణ్ యాదవ్ డాక్టర్ ప్రణీత్ ఉయ్యాల యాదయ్య గౌడ్ గట్ల ఈశ్వర్ ముత్యాల పుష్పమ్మ నామినేషన్ వేయడం జరిగింది కాబట్టి ఈ ప్యానల్ కాలనీ సభ్యులందరూ కూడా ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మనసారా పేరుపేరునా కోరుకుంటున్నాము అని అన్నారు.

# పేదింటికి ప్రోత్సాహం అందజేస్తున్న ఉప్పల ట్రస్ట్



**తలకొండపల్లి నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :** నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వేంకటేశ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మరల ఎల్లయ్య ఇంటి ఫినిషింగ్ కోసం ఆర్థిక స్థోమత లేక ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వేంకటేశ్‌కు సభ్యులు వివరించారు.వెంటనే ఆయన స్పందించి ట్రస్ట్ ద్వారా సిమెంటును ఆదివారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో..తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలితజోతయ్య,మాజీ మండల కో ఆప్షన్ ఇమ్రాన్, సింగల్ విండో డైరెక్టర్లు యాదయ్య,శేఖర్ యాదవ్,వార్డు సభ్యులు ఈశ్వర్,దశరథం,రవి,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా స్వాతి కిచెన్ ప్రారంభం - ఏసీపి నవీన్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజాజ్యోతి ప్రతినిధి :** బి.యన్.రెడ్డి పరిధిలోని జెడ్పి రోడ్ నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి కిచన్ నేడు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. అందరికీ రుచికరమైన వంటకాలను అందించాలని లక్ష్యంతో ఈ రెస్టారెంట్ ను ప్రారంభించామని నిర్వాహకులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ..స్వాతి కిచెన్ లో వెజ్ నాన్ వెజ్ బిర్యానీ మిల్స్ టిఫిన్స్ స్నాక్స్ లభించునని అన్నారు మరియు కస్టమర్లకు అన్ని రకాల వంటకాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. నాణ్యతతో కూడిన సుచి శుభ్రతతో కూడిన వంటకాలే మా ప్రధాన లక్ష్యమని అన్నారు.

# 5వ తారీకున జరిగే కార్తీక మహోత్సవాలకు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారికి ఆహ్వానం - ఈవో లావణ్య



**ఎల్బీనగర్ ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఎల్బీనగర్ నియోజక వర్గంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఈ నెల 5న జరగనున్న కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు హాజరుకావాలని ఎల్బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారిని ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఈవో లావణ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ ధర్మకర్త మధుసాగర్, చైతన్యపురి డివిజన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం - కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజాజ్యోతి ప్రతినిధి :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్ర కేసరి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కార్యాలయంలో కలిసి కాలనీలో అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవిశంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ట్రెజరర్ నరసింహ, ఉపాధ్యక్షులు సత్యమూర్తి, సుధాకర్ యాదవ్, జాయింట్ సెక్రటరీలు వాసుదేవరావు, నీలకంఠేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కృష్ణ, అశోక్, లక్ష్మణరావు, రామచంద్రుడు, స్వతంత్రరావు, సుశీలా దేవి, రాజ్ భరత్, రామశర్మ, స్వర్ణ హారతి, ఆడిటర్ శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

## 69 వ ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ (యూ-14)పోటీలకు జ్యోతి స్కూల్ విద్యార్థిని ఎంపిక

జగిత్యాల టౌన్,నవంబర్02, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన 7 వ తరగతి అర్హా ఫిర్దౌస్ గోదావరి ఖని లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం క్రీడా మైదానం లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నవంబర్ 03 తేదీ నుండి 05 తేదీ వరకు వికారాబాద్ జిల్లా లోని బ్లాక్ స్టేడియం జరిగే 69 వ ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ (యూ–14)పోటీలకు ఎంపిక జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థిని అర్హా ఫిర్దౌస్ నీ అభినందించి రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరి చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 02,ప్రజాజ్యోతి

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 20 మందికి



ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,నాయకులు అడ్వకేట్ శ్రీరాములు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,సత్తి రెడ్డి,శ్రీరామ్ భిక్షపతి,మాజీ కౌన్సిలర్ క్యాదసు నవీన్,చంద్ర మౌళి,తిరుపతి గౌడ్ ఆసుపత్రి సిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయం లో ద్వాదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల టౌన్, నవంబర్ 02,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరి దేవాలయం లో 2025 నవంబర్ 02 ఆదివారం (భా నువాసరే కార్తీక మాసం శుక్ల పక్షం ద్వాదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు





సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు.ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం,విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని భక్తులలో విశ్వాసం ఉంది ద్వాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్,భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి,స్వాతి,చెన్నూరి శ్రీధర్ సరోజన,జోగ రమేష్ లత, ప్రవీణ్,తోట ప్రసాద్ గంగాధర్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వాఖ్యలపై భాజపా నిరసన

కథలాపూర్, నవంబర్ 2(ప్రజాజ్యోతి):

ఆపరేషన్ సింధూర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కథలాపూర్ బీజేపీ శాఖ అధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పటాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కథలాపూర్



బస్టాండు సమీపంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సద్మర్భంగా మండలాధ్యక్షుడు మల్యాల మారుతి మాట్లాడుతూ రక్షణ దళాలపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ఎన్నికల ప్రచారంలో అలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. గాందారి శ్రీనివాస్, కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్,కల్లెడ ప్రసాద్, రాజం, శివ, నరేందర్, ప్రవీణ్, శ్రీధర్, అనీల్, కిషోర్, శ్రీకర్, రాజేష్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన వరి పంటను పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల నవంబర్ 02 ప్రజాజ్యోతి

కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నేలకొరిగిన వరి పంటను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు పరిశీలించారు. కోరుట్ల మండలంలోని వెంకటాపూర్, మెట్టుపల్లి మండలంలోని వేంపేట, మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్, గ్రామాలలో పర్యటించి నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు. చిట్టాపూర్ గ్రామంలో చెరుకు పంటను పరిశీలించారు. అనంతరం జువాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలోని ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చక్కెర కర్మాగారం ఏర్పాటు చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నడుస్తున్న చక్కెర కర్మాగారండి మూసివేసిందని దానివల్ల ఈరోజు రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో వరి పంటనే పండిస్తున్నారని చక్కెర కర్మాగారం మూసి వేయకుండా ఉంటే ఈరోజు రైతులకు ఈ అకాల తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం వాటిల్లేదు కాదని పంట మార్పిడి ద్వారా చెరుకు నాటి రైతులు అత్యధిక లాభం పొందే వారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చుతారని వారు అధికారంలో ఉన్న సమయంలో రైతులను దుర్భాషలాడారని అన్నారు. రైతులపై కేసులు పెట్టించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదని జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అన్నారు.పర్యటనలో కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు నాయని సురేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, యతిరాజం నరసయ్య, కాంగ్రెస్ నాయకులు అంతడపుల నరసయ్య,కొత్తపెల్లి రాజారెడ్డి, యిట్టేది శంకర్,డబ్బా రాజేష్, చిట్టిబాబు, షేక్ మహ్మద్, ఆయా గ్రామాలలోని రైతులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లోని నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## గుంతల రోడ్డు మరమ్మతులు చేసిన మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్

### ధన్యవాదాలు తెలిపిన ఇల్లందకుంట మండల ప్రజలు

ఇల్లందకుంట, నవంబర్02( ప్రజాజ్యోతి ):

ఇల్లందకుంట మండల కేంద్రంలో పరకాల వెళ్లే





ప్రధాన రహదారి పై గుంతలు ఏర్పడి నాలుగేండ్ల నుండి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.. ఇదే విషయాన్ని ఇల్లందకుంటకు చెందిన ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ కందల కొమురెల్లి, సిరిసేడు కి చెందిన కొక్కుల దేవేందర్ సమస్యను చిన్నకోమటిపల్లి గ్రామానికి చెందిన జమ్మికుంట ఉమ్మడి మండల్ మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించారు. సమస్యను తెలిపిన వెంటనే సుమారు 15 వేల విలువ చేసే రెండు టిప్పర్ల ద్వారా సిమెంట్, సుర కంకరతో తాత్కాలికంగా మరమ్మతులు చేపించినట్లు కందాల కొమురెల్లి కొక్కుల దేవేందర్ తెలిపారు.. ద్విచక్ర వాహనదారులు ప్రతి రోజు వారి కుటుంబ సభ్యులతో ప్రమాదాల బారిన పడుతున్నట్లు సమాచారం అందించగానే స్పందించిన మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్ కి మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో ప్రభుత్వము అధికారులు శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపాలని డిమాండ్ చేశారు.

## అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానెల్ ఘన విజయం

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 2( ప్రజాజ్యోతి)

కరీంనగర్ సహకారఅర్బన్ బ్యాంకు జరిగిన ఎన్నికలలో కర్ర రాజశేఖర్ ప్యానల్ మెజారిటీ డైరెక్టర్ స్థానాలను దక్కించుకుంది. పోలింగ్ శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరుగగా ఓట్ల లెక్కింపు ఆదివారం వరకు కొనసాగింది. మూడు ప్యానల్ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించగా మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ ప్యానల్ నుండి 9 మంది గెలుపొందారు.. కర్ర రాజశేఖర్ ప్యానల్ కు పార్టీ లకు అతీతంగా మద్దతు లభించడంతో ఆయన ప్యానల్ గెలుపు సులువైనది. గడ్డం విలాస్ రెడ్డి ప్యానల్ నుండి ఒక్కరూకూడా గెలుపొందలేదు. కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావుప్యానల్ నుండి ఇద్దరు మాత్రమే గెలుపొందారు.కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు 12 డైరెక్టర్ స్థానాలకు 56 మంది పోటీ పడగా 43 మంది 9 జనరల్ స్థానాలకు, ఐదుగురు రెండు మహిళా స్థానాలకు, ఒక ఎస్సీ, ఎస్టీ స్థానానికి 8 మంది పోటీ పడ్డారు. కర్ర రాజశేఖర్ ప్యానల్లో డైరెక్టర్లుగా టి.వీరారెడ్డి, బాశెట్టి కిషన్ దేశ వేదం, బండ ప్రశాంత్ దీపక్, బొమ్మరాతి సాయికృష్ణ, సరిల్ల రతన్ రాజు, ముద్దసాని శ్వేత, వరాల జ్యోతిలు విజయసాదించారు. వెలిచాల రాజేందర్రావు నిర్మల భరోసా ప్యానల్ అనురాసు కుమార్, ఉయ్యాల ఆనందంలు



విజయం సాదించారు. వీరితో పాటు ప్యానల్ కు సంబందం లేకుండా కన్న సాయి గెలిచారు. సోమవారం సమావేశం నిర్వహించి చైర్జన్ ను ఎన్నుకుంటారు. రాజశేఖర్ చైర్మన్ ఎన్నిక లాంఛనం కానుంది.


గెలుపునకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు– కర్ర రాజశేఖర్

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో మా ప్యానెల్ కు మద్దతు తెలిపిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , కేంద్ర మంత్రి బండి సంజయ్, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బ్యాంకు అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కృషి చేస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో అందరి సహకారంతో బ్యాంకును మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని తెలిపారు. తమ గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## కారు ఢీ కొట్టి. యువకుడి మృతి.

కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 2(ప్రజా జ్యోతి)

కారు ఢీ కొట్టి. యువకుడు మృతి చెందిన సంఘటన. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మీర్జంపేట్ గ్రామంలో. ఆదివారం రోజున జరిగింది. పోలీసులు. గ్రామస్తులు తెలిపిన. వివరాల పతనం ప్రకారం. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మీర్జంపేట్ గ్రామానికి చెందిన. రామంచ సురేందర్. 45 సంవత్సరాల యువకుడు. నడుచుకుంటూ వెళ్తుండగా. ఎండి షబ్బీర్. అనే కారు డ్రైవరు. కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ. యువకుడికి ఢీకొట్టాడు. దీనితో. తలకు కాళ్లకు పలుచోట్ల గాయాలయ్యాయి. గాయాల పాలైన ఆయనను. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం. వరంగల్లులో గల ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ. పరిస్థితి విషమించి. ఆదివారం రోజున మృతి చెందాడు. సిరికొండ శ్రీనివాస్. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు. పోలీసులు తెలిపారు.





## మార్వాడీ గో బ్యాక్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా 'సన్నీ'

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),నవంబర్ 02:

మార్వాడీ గో బ్యాక్ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్దపల్లికి చెందిన బొంకూరి సురేందర్ సన్నీ నియమితులయ్యారు.ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి ఆదివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన సురేందర్ సన్నీ,గుజరాత్,రాజస్థాన్ నుండి వచ్చిన మార్వాడీల కారణంగా స్థానికుల వ్యాపార,ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అనేక రంగాల్లో స్థానికులు ఉపాధి కోల్పోవడానికి మార్వాడీలే కారణమని ఆయన పేర్కొన్నారు.మార్వాడీల ఆగడాలను అడ్డుకుని, స్థానికంగా ఉన్న వివిధ వర్గాల వారికి అండగా ఉంటామని సన్నీ భరోసా ఇచ్చారు.తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన పిడమర్తి రవికి సురేందర్ సన్నీ కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు

కోరుట్ల నవంబర్ 02 ప్రజాజ్యోతి

కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగిన స్వామివారి కళ్యాణంలో



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి, చిట్టిబాబు, డబ్బా రాజేష్, తదితరులు ఉన్నారు

## జిల్లాలోని డిసిసి అధ్యక్షులుగా బీసీలకు పెద్దపీట వేయాలి

### జెట్టి నరేంద్ర బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు

మెట్ పల్లి, నవంబర్ 2, ప్రజా జ్యోతి:

ప్రస్తుతం కొనసాగుతున్న డిసిసి నియామకాలులో 50% బీసీలకు అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వాలని బిసి విద్యార్థి జగిత్యాల్ జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి నరేంద్ర



కాంగ్రెస్ పార్టీని కోరారు. సామాజిక న్యాయ సాధన కోసం గత నెలలో 18న జరిగిన బంద్ కు కాంగ్రెస్ కలిసి రావడం రాష్ట్రంలో అధికారంలో ఉంది మరి కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీలు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ బంద్ కు మద్దతు తెలపడం జరిగింది ఇదే తరుణంలో న్యాయస్థానాలతో సంబంధం లేని పార్టీ పదవులను అధికారిక పదవుల బీసీలకు అప్పజెప్పడంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి ముక్తార్, రవి, కార్తీక్, ఈశ్వర్,సురేష్,త్యాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తులసి కల్యాణం

జగిత్యాల టౌన్, నవంబర్02, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం కూరగాయల మార్కెట్ లోని శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని, కార్తీక దామోదర తులసి, శ్రీకృష్ణ కళ్యాణం, మహోత్సవాన్ని 2025 నవంబర్ 02





ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజు ఎంతో పవిత్ర మైనదిగా భావించి మహిళలు భక్తులు ,దంపతులు వేద పండితులకు సాలగ్రామ దానం, కుష్మాండ దానం, దీపదానం, వత్తులు వెలిగించి కార్యక్రమాన్ని జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా వచ్చిన భక్తులందరికీ, తీర్థ ప్రసాదాలు స్వామివారి ప్రసాదంగా అన్నప్రసాదాన్ని విందు భోజనంగా అందించారు. బ్రాహ్మణులందరికీ విందు భోజనం, వడ్డించారు. ఈ మహా అన్నప్రసాదంలో దాదాపు 500 మంది పాల్గొని ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, ఫౌండర్ ట్రస్ట్ సభ్యులు, బాసెట్టి లవకుమార్, మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, గౌరిశెట్టి రామ్మూర్తి దేశాయ్,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,కమిటీ సభ్యులు ఆలయ ఈవో ఎస్. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ లో శివ కేశవ ఆలయంలోసామూహిక సత్యనారాయణ వ్రతం

ఎల్లారెడ్డిపేట నవంబర్ 2 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు శివ కేశవ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతము ఘనంగా నిర్వహించారు . పండితులు విశ్వనాథ శర్మ, శ్రీనివాస్ శర్మ ,శీను పంతులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ కేశవ ఆలయ భక్త బృందము పాల్గొన్నారు.



# రైతు కి అండగా ఉంటాం పంట నష్టపరహార నివేదిక ఇవ్వండి ఎమ్మెల్యే రాగమయి

## నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో సమావేశం

సత్తుపల్లి నవంబర్02(ప్రజా జ్యోతి)

ఇటీవలన రైతులను నిండా ముంచిన మొంధా తుఫాను వలన రైతుల పంట నష్టం జరిగి రైతులు ఆవేదన చెందుతుండటంతో, విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ నియోజక వర్గంలోని సత్తుపల్లి,వేంసూర్, పెనుబల్లి,కల్లూరు,తల్లాడ వ్యవసాయ అధికారులతో శనివారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు కచ్చితంగా అండగా ఉంటామని, ప్రతి ఒక్కరూ ఆయా వ్యవసాయ అధికారులు నేరుగా రైతులను కలిసి,వంట నష్ట వివరాలను నమోదు చేసి నివేదిక ఇవ్వాలని తెలియజేశారు. రైతులకు అందుబాటులో ఉండండి, వారి పంటలను పరిశీలించండి వారి అభివృద్ధి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి అవకతవకలు జరగవద్దు అని, గతంలో కొన్ని సంఘటనలు జరిగాయని అవి పునరావృతం జరిగితే చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు. పంట నష్ట నివేదికను తయారుచేసి అందిస్తే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ఇస్తానని,ప్రభుత్వం తరపున రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్ రెడ్డి, ఏవోలు శ్రీనివాసరావు, రామ్మోహన్,ఏ ఈ ఓ లు ఆశాజ్యోతి లు ఉన్నారు.

# అయ్యప్ప దీక్షాదారులకు బిక్ష అందించిన దూదిపాళ్ల రాంబాబు

సత్తుపల్లి నవంబర్02(ప్రజా జ్యోతి)

పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు 350 మంది దీక్షా దారులకు



ఆదివారం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ విశేషమైన కార్తీక మాసంలో దీక్ష దారులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఇటువంటి గొప్ప అవకాశం కలిగించిన ఆలయ ట్రస్టు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు గారి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పోలిశెట్టి శివకుమార్, భీమిశెట్టి శ్రీనివాస్,అయ్యప్ప స్వామి శేష వస్త్రాలు అందజేసి నవంబర్ 5వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు ఆలయంలో ప్రతి రోజు చిన్న పడిపూజ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నలజాల చంద్రరావు, జంగా సత్యనారాయణ, మాధవరెడ్డి మురళి కృష్ణ, ముత్తా వెంకటేశ్వరరావు, గోదా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాది ఖానా కమిటీని సన్మానించిన ఖమ్మం సిటీ కాంగ్రెస్ మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన షాది ఖానా కమిటీ నంబర్స్ ని సన్మానించిన ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ



అధ్యక్షులు అబ్బాస్ బేగ్ ఆదివారం సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో షాది ఖానా అభివృద్ధి కోసం నిధులు, నిక్షేపాలు అందిస్తూ కమిటీ నాయకులు అందరితో మంచి స్వభావముతో కలిగి ఉండి కమిటీని ముందుకు సాగి నింపాలని నా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

# వైన్, బెల్ట్ షాపులు ఏర్పాటు చేయొద్దంటూ స్థానికుల ఆందోళన

భద్రాచలం, అక్టోబర్ 31,ప్రజాజ్యోతి :

భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ కార్యాలయానికి ఎదురుగా ఉన్న వైఎస్సార్ నగర్ పరిసరాల్లో వైన్ షాపులు, బెల్ట్ షాపులు ఏర్పాటు చేయకూడదంటూ స్థానికులు ఆదివారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.



ఈ ప్రాంతంలో విద్యాసంస్థలు, దేవాలయం, గిరిజన మ్యూజియం, ప్రభుత్వ కార్యాలయాలు ఉండడంతో పాటు భక్తులు, విద్యార్థులు, మహిళలు, పర్యాటకులు తరచుగా రాకపోకలు చేస్తారని నివాసితులు తెలిపారు. ఇలాంటి పవిత్రమైన, ప్రజా రద్దీ ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణాలు ఉంటే సామాజికంగా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

యువత మాదకపదార్థాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగే సూచనలు ఉన్నాయని వారు అన్నారు. మానవతా దృక్పథంతో, ప్రజల అభ్యంతరాలను గౌరవించి వ్యాపారులు ముందుకు రాకూడదని విజ్ఞప్తి చేశారు.

అదే విధంగా, స్థానికుల అభ్యంతరాలను వెంటనే పరిగణనలోకి తీసుకుని మద్యం షాపుల అనుమతులను రద్దు చేయాలని వైఎస్సార్ నగరవాసులు అధికారులను కోరుతున్నారు. ప్రజా ప్రయోజనాలను కాపాడే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

# పి.డి.యస్.యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి

## ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి మరో మైలురాయి కానున్న సత్తుపల్లి కేంద్రం

## సమాన విద్యా, సమాన సమాజ స్థాపన ధ్యేయంగా ఉద్యమిద్దాం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పిలుపు

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను అడ్డుకునే దిశగా,సమానత్వ సమాజ స్థాపనకు సంకల్పంగా, నవంబర్ 4వ తేదీన సత్తుపల్లి కేంద్రంగా పి.డి.యస్.యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ తెలిపారు.స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పి.డి.యస్.యూ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యా వ్యవస్థలో మార్పులు వస్తాయని ప్రజలు ఆశించినప్పటికీ, బీఆర్ఎస్ పాలనలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ విద్యా రంగం మరింత దెబ్బతిందని విమర్శించారు.ముఖ్యంగా పేద విద్యార్థులకు ఆసరాగా నిలిచిన ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లలో నిర్లక్ష్యం కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు.శాస్త్రీయ,ప్రజా విద్యా పరిరక్షణ, ఉద్యోగ–ఉపాధి అవకాశాల సాధనకై పి.డి.యస్.యూ నిరంతర పోరాటాలు కొనసాగిస్తోందని తెలిపారు.1960లలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాల ప్రభావంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా పుట్టిన పి.డి.యస్.యూ,జార్జ్ రెడ్డి వంటి వీర విద్యార్థుల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి దిశా నిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు.ఈ మహాసభలు విద్యార్థి ఉద్యమ చరిత్రలో మరో మైలురాయి కానున్నాయని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామిక వాదులు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్, వెంకటేష్ శ్రీను, స్టాలిన్, నరేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 1లక్ష 30 వేల రూపాయల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు, వికలాంగులకు పంపిణీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం 14వ వార్షికోత్సవం సందర్భంగా డిఆర్పిసి భవనం నందు ఘనంగా నిర్వహించారు . ఈ



సందర్భంగా పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం లక్ష రూపాయల స్కాలర్షిప్లను పేద పద్మశాలి పిల్లలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు . అలాగే ప్రతి సంవత్సరం పదవీ విరమణ మరియు పదోన్నతి పొందిన ఉద్యోగస్తులను సతి సమేతంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు . ఈ సంవత్సరం వికలాంగులకు 30 వేల స్కాలర్షిప్ ను పంపిణీ చేశామని తెలియజేశారు . రాబోవు కాలంలో ఈ స్కాలర్షిప్ లను రెండు లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు . సంఘం ప్రధాన కార్యదర్శి మొరం మధు కుమార్ కార్యక్రమాన్ని అన్ని రంగాల్లో విజయం సాధించేలా కృషి చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్థపు మురళి , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జిల్లా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారు కానీ రాజకీయంగా లేరని కావున పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని పేర్కొన్నారు.అనంతరం సుమారు 1లక్ష 30 వేల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు, వికలాంగులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంచ నాగరాజు , మోతుకూరు జానకి రాములు , ఉదారి గోపాల్ రావు , బందారు వెంకన్న , అప్పని భాస్కరరావు , నాగుల కృష్ణమూర్తి ,రచ్చ రామారావు , పిల్లలమర్రి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడి – తీవ్రంగా ఖండించిన పూసల విశ్వనాథం

పాల్వంచ(రూరల్), నవంబర్ 02(ప్రజా జ్యోతి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు పట్టణంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ఈ దాడిలో పార్టీ కార్యాలయంలోని జెండా గద్దెను కూల్చివేయడం,కుర్చీలు,ఫర్నిచర్, కంప్యూటర్ పరికరాలు వంటి సామగ్రిని ధ్వంసం చేసినట్లు సమాచారం.ఈ ఘటనపై స్పందించిన పాల్వంచ మండల బీఆర్ఎస్ ఇన్‌చార్జి పూసల విశ్వనాథం తీవ్ర ఆగ్రహం



వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీ కార్యాలయాలపై దాడి చేయడం అత్యంత తీవ్రమైన చర్య అని పేర్కొంటూ, ఇ టువ ంటి ధోరణులను ఎట్టి పరిస్థితుల్లోనూ స హించ బోమ న్నారు. ప క్కా ప్రణాళికతో కాంగ్రెస్ నేతలు దాడి చేశారని ఆరోపించిన ఆయన,ఘటనలో పాల్గొన్న వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు.

# బిఆర్ఎస్ కార్యాలయం పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఇల్లందు, నవంబర్ 2, ప్రజాజ్యోతి:

మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు ఎస్ రంగనాథ్, అబ్దుల్ నబి లు డిమాండ్ చేశారు. ఆదివారం మణుగూరు బిఆర్ఎస్ కార్యాలయం ఆదివారం మణుగూరు బిఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నల్ల కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణుగూరు బిఆర్ఎస్ కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ తో పాటు ఆఫీసులో ఉన్న కార్యకర్తలను తీవ్రంగా గాయపరిచారన్నారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల కాలంలో ప్రశాంతంగా ఉన్న రాష్ట్ర శాంతి భద్రతలు కాంగ్రెస్ ప్రభుత్వంలో కాలరాస్తున్నారని, అధికార పార్టీ నాయకులు బాధ్యత మరచి గుండాల్లా వ్యవహరిస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటిని ప్రశ్నించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు స్థానికంగా లేని సమయంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోకి వెళ్లి కార్యకర్తలపై దాడి చేయడాన్ని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బార్,



వసంతరావు, దేరంగుల పోషం, సనా రాజేష్, లలిత కుమార్ పాసి, పాలడుగు రాజశేఖర్, పరికపల్లి రవి గౌడ్, రాచపల్లి శ్రీను, సర్దార్, మూలగుండ్ల ఉపేందర్ రావు, రామ్ లాల్ పాసి, సుందరగిరి శ్రీను, ఎంటెక్ మహేందర్, గడ్డి శీను, తుంగపల్లి మహేష్, కిషన్, మదర్ బి, ఇమ్రాన్, బాబా, జలీల్, దామర శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.a

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి పిరికిపందల చర్య

టేకులపల్లి,నవంబర్02,ప్రజాజ్యోతి:

మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి పిరికి పందల చర్య అని బిఆర్ఎస్ నాయకులు చీమల సత్యనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు లేని సమయంలో ప్రజా పాలన అని చెప్పుకొనే కాంగ్రెస్ రౌడీ నాయకులు ఇలాంటి అరాచకాలకు పాల్పడడం సిగ్గు చేటు అని అగ్రహం వ్యక్తం చేశారు.జిల్లాలో పలు సమస్యల పైన గల వ్యక్తి ప్రశ్నిస్తుంటే అభివృద్ధి చేయలేక దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చట్టం ముందు అందరూ సమానులే అని గుర్తు చేశారు.నిరాధారమైన ఆరోపణలతో ఫర్నిచర్ ధ్వంసం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ, బీసీల మధ్య గొడవలు సృష్టించి తెరవెనుక చేరి చలిమంటలు కాగుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ నిధులు తీసుకురాక అభివృద్ధి చేయక ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడడం ఏమిటని, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తక్షణమేదాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..



# చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

## రైతాంగ సమస్యల పరిష్కారానికి ఏఐకేఎంఎస్ పిలుపు.

టేకులపల్లి,నవంబర్02,ప్రజాజ్యోతి:

రైతాంగం పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల10వ తేదీ కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఎర్రాయి గూడెంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భుక్య హర్జ మాట్లాడుతూ రైతు పండించిన మొక్కజొన్న పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు.సిసిఐ కేంద్రాలను టేకులపల్లి సెంటర్లో ఏర్పటు చేయాలని తేమతో సంబంధం లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన మొక్కజొన్నలను




ప్రభుత్వమే సెంటర్స్ ని ఏర్పాటు చేసి కొనుగోలు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతాంగ తదితర సమస్యలపై కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,ఎట్టి నరసింహా రావు,భానోత్ హరి సింగ్, బాబూ లాల్,శంకర్,బాబు,సామ్య తది తరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి

ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు పాఠశాల ఉపాధ్యాయుడు నీలం అజయ్ కుమార్ 37 సంవత్సరాల పాటు నిర్విరామ సేవలు అందించారని, పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం ఆదివారం స్థానిక శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి టీఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు అనుమోలు కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్ అయిన ఉపాధ్యాయుల ఫెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీలం అజయ్ కుమార్ వృత్తి ధర్మాన్ని కచ్చితంగా పాటించిన సత్యనిష్ఠ ఉపాధ్యాయుడు. సమయపాలన, సౌమ్యత, శ్రద్ధతో పనిచేసి విద్యార్థుల్లో శ్రమ, క్రమశిక్షణ, విలువల పట్ల




అవగాహన పెంచారు. ఆయన బోధనలో రూపుదిద్దుకున్న వందలాది మంది విద్యార్థులు సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిష్ఠాత్మక స్థానాల్లో ఉన్నారని ప్రశంసించారు. అలాగే యుటిఎఫ్ కార్యకలాపాల్లో నీలం అజయ్ కుమార్ పాత్ర విశేషమని పేర్కొంటూ సంఘానికి అంకితభావంతో సేవలందించి, ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ ముందున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆయనకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, మాజీ విద్యార్థులు, యుటిఎఫ్ నాయకులు పాల్గొని నీలం అజయ్ కుమార్ గారిని సన్మానించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు చావా.రామకృష్ణ, బండారు నరసింహారావు,కృష్ణారావు,ఐలూరు వెంకటేశ్వర రెడ్డి ,సుధాకర్ రెడ్డి వీరయ్య సాంబశివరావు, వెంకట నరసయ్య నరసింహారావు, శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యాయ సంఘ నాయకులు నంద్రు. వెంకటేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు, నాగూర్ వలి, రామకృష్ణ, శివపార్వతి, కావ్య,ఫాతిమా, సైదారావు,యామిని,నాగమల్లేశ్వరి, రత్నకుమారి కాజా,భరత్,నాగేశ్వర రావు ,రవి కుమార్, కంచర్ల శ్రీనివాసరావు, మదన్ మోహన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి,నాగరాజు,వీరయ్య, సాంబశివరావు, సాంబయ్య,మీరఖాన్,లక్ష్మణరావు,ఇస్మాయిల్, రాజారావు, అజయ్ కుమార్ గారి బంధుమిత్రులు, పెన్షనర్ నాయకులు సాంబయ్య, మీరా ఖాన్, లక్ష్మణరావు, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి హేయమైన చర్య

ఇల్లందు, నవంబర్ 2, ప్రజాజ్యోతి:

మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి హేయమైన చర్య అని బిఆర్ఎస్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, లకావత్ దేవిలాల్ నాయక్ లు అన్నారు. ఆదివారం స్థానిక బిఆర్ఎస్ నియోజక



వర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనా అంటే కాంగ్రెస్ పార్టీ గుండాలతో ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలను తగులపెట్టడం, హైడ్రా పేరుతో కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, ప్రజా సమస్యలు, జిల్లాకు జరుగుతున్న నష్టం, అన్యాయం పట్ల ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే ఎక్కడ ప్రజలలో తమ ఉనికిని కోల్పోతామన్న భావనతో కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులకు తెగబడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగడం లేదని, రాక్షస పాలననా అని ఆరోపించారు. మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ రౌడీల దాడి పట్ల పోలీసులు ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు జెకె శ్రీనివాస్,డేరంగుల పోశం, కడగళ్ల నారాయణమ్మ, మసూద్ రబ్బు, గిన్నారపు రాజేష్, కాసాని హరిప్రసాద్, సత్తాల హరికృష్ణ, భూక్య సురేష్, నీలం రాజశేఖర్, చాంద్ పాష, కొండూరి రవికాంత్, నెమలి నిఖిల్, శ్యామ్, లక్ష్మీనారాయణ, బొడ్డుపల్లి సతీష్, మిర్జాబేగ్, దుంపటి కృష్ణ, బాసాని రాములు, బింగి వెంకన్న, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో దారుణం..

మొదటిపేజీ తరువాయి..

గొంతు కోసి హత్య చేశాడు. వరుస హత్యల అనంతరం నిందితుడు యాదయ్య కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. కూతురిని చంపే ప్రయత్నం చేయగా.. తృటిలో ఆమె తప్పించుకుంది. ఈ ఘటనలో మొత్తం 4 మంది మృతి చెందారు. ఈ హత్యలు, ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాపురం ఉంటున్న యాదయ్య అనే వ్యక్తి భార్య అలవేలు, వదిన హన్మమ్మ, కూతురు శ్రావణిలను కొడవలితో హత్య చేశాడు. అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దంపతుల మరో కూతురు అపర్ణను కూడా యాదయ్య చంపేందుకు యత్నించాడు. అయితే ఆమె స్వల్ప గాయాలతో బయటపడింది. ఈ దారుణ ఘటన ఆదివారం (నవంబర్ 2) తెల్లవారుజామున చోటు చేసుకుంది. రోజువారీ కూలీగా పనిచేసే యాదయ్య భార్య అలవేలు పై నిత్యం అనుమానం వ్యక్తం చేస్తూ నిందితుడు యాదయ్య గొడవ పడేవాడని స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఈ రోజు తెల్లవారు జామున మరోమారు గొడవ పడగా ఇద్దరిని రాజీ చేసేందుకు వచ్చిన వదిన హన్మమ్మతో సహా భార్య, పిల్లలపై యాదయ్య కొడవలితో దాడి చేశాడు. వీరు ముగ్గురు మృతి చెందగా.. మరో కూతురు అపర్ణ మాత్రం తప్పించుకుంది.హత్యల అనంతరం ఇంట్లోనే ఉరి వేసుకొని యాదయ్య ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. హత్యలకు, ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందన్న డీఎస్పీ వెల్లడించారు.

## మైక్రోసాఫ్ట్‌లో మళ్లీ నియామకాలు

మొదటిపేజీ తరువాయి..

చేసింది. ఇన్వెస్టర్ బ్రాడ్ గెర్స్టనర్‌తో జరిగిన బీజీ2 పాడ్‌కాస్ట్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఈ విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో తమ ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ నియామకాలు 'స్మార్టర్, మోర్ లెవరేజ్డ్' పద్ధతిలో ఉంటాయని, ఏఐ సాంకేతికతే దీనికి చోదకశక్తిగా నిలుస్తుందని తెలిపారు. 2025 జూన్ చివరి నాటికి మైక్రోసాఫ్ట్‌లో సుమారు 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. గతంలో దాదాపు 15,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించినప్పటికీ, ఉద్యోగుల సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. దీనికి భిన్నంగా, ఏఐ బూమ్ రాకముందు 2022లో కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 22 శాతం పెంచుకుంది. మైక్రోసాఫ్ట్ తన దృష్టిని ఏఐ మౌలిక సదుపాయాలు, భాగస్వామ్యాలు, మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్ వంటి టూల్స్‌పై పెట్టుబడులు పెట్టడం వల్లే నియామకాల వేగం తగ్గింది. ఇకపై భారీగా నియామకాలు చేపట్టే దశ ముగిసిందని, 'టార్గెటెడ్ స్కేలింగ్' దశ ప్రారంభమైందని నాదెళ్ల వివరించారు. ఏఐ సహాయంతో చిన్న బృందాలు కూడా అద్భుతమైన ఫలితాలు సాధించగలవని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యోగులు చేసే ప్రతీ పనిలో ఏఐ వినియోగం తప్పనిసరి అని, ఇది ఒక 'అన్‌లెర్నింగ్, లెర్నింగ్' ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. డిమాండ్‌కు తగినట్లు నియామకాలు చేపట్టలేని పరిస్థితుల్లో, తమ కంపెనీ ఫైబర్ నెట్‌వర్క్ కార్యకలాపాలను నిర్వహించడానికి ఎగ్జిక్యూటివ్ ఏఐ ఏజెంట్లను ఎలా ఉపయోగించారో ఆయన ఉదాహరణగా చెప్పారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది కూడా మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగులలో 4 శాతం, అంటే సుమారు 9,000 మందిని తొలగించిందని పలు నివేదికలు వచ్చాయి. ఈ కోతలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగంపై తీవ్ర ప్రభావం చూపాయి. వ్యూహాత్మక వృద్ధి రంగాలపై దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్‌బాక్స్ హెడ్ ఫిల్ స్పెన్సర్ తెలిపారు.

## రైతులకు శుభవార్త..!

మొదటిపేజీ తరువాయి..

ఆదాయాన్ని పెంచడానికి 'బీహార్ డైరీ మిషన్' ఏర్పాటు చేస్తామని మోదీ అన్నారు. మహాఘట్బంధన్‌ను కూడా ఆయన విమర్శించారు, వారి వైరం చాలా పెరిగిందని, కాంగ్రెస్‌ను మ్యానిఫెస్టోలో లేదా ప్రచారంలో పరిగణించలేదని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగం -ఆధారిత పరిశోధన, అభివృద్ధి పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 3న %×చీ=% 1 లక్ష కోట్ల %=ఇ×% స్కీమ్ నిధిని ప్రారంభించనున్నారు . ఆర్జేడీ-కాంగ్రెస్ మధ్య వైరం తీవ్రంగా పెరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో కూడా వినిపించలేదు, ప్రచారంలో కూడా వారిని పరిగణనలోకి తీసుకోలేదు. ఎన్నికలకు ముందే ఎంత ద్వేషం పెరిగిందంటే, ఎన్నికల తర్వాత వారు ఒకరి తలలు ఒకరు పగులగొట్టుకోవడం ప్రారంభిస్తారని ఎద్దేవా చేశారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమి "సంకల్ప్ పాత్ర"లో పిల్లల విద్య, కుటుంబ ఆరోగ్య సంరక్షణ, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు నీటిపారుదల సౌకర్యాలకు సంబంధించిన నిబంధనలు రూపొందించామని ప్రధాని మోదీ చెప్పారు. ఒకవైపు ఎన్డీఏ నిజాయితీగల మ్యానిఫెస్టోను సమర్పించగా, మరోవైపు అడవి రాజ్యం నుండి వచ్చిన వారు తమ మ్యానిఫెస్టోను అబద్ధాలు, మోసం, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలతో నిండిన పత్రంగా మార్చారు. కాగా బీహార్‌లోని 243 సీట్ల అసెంబ్లీకి నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగుతుంది.




# విజేతగా టీమిండియా

**తొలిసారి ప్రపంచకప్‌ను ముద్దాడిన భారత్**

**సౌతాఫ్రికాతో ఫైనల్లో టీమిండియా ఘనవిజయం**

**52 పరుగుల తేడాతో గెలుపొందింది భారత్**

**వర్మ, శర్మ ఇద్దరూ ఆల్‌రౌండ్ ప్రతిభ**

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. ఆదివారం నవీ ముంబై వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన హర్మన్‌సేన 52 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఎన్నోఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ప్రపంచకప్‌ను ముద్దాడింది. అభిమానులతో కిక్కిరిసిన మైదానంలో వందేమాతరం నామస్మరణ మధ్య తమ చిరకాల కోరికను నెరవేర్చుకుంది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో దీప్తి శర్మ మ్యాజిక్.. షెఫాలీ వర్మ ఆల్‌రౌండ్ షో, అమన్ జోత్ కౌర్ స్టన్నింగ్ క్యాచ్ భారత్‌కు విజయాన్నందించాయి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ షెఫాలీ వర్మ(78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 87), దీప్తి శర్మ(58 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 58 ) హాఫ్ సెంచరీలతో రాణించగా.. స్మృతి మంధాన(58 బంతుల్లో 8 ఫోర్లతో 45), రిచా ఘోష్(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. సౌతాఫ్రికా బౌలర్లలో ఖాక(3/58) మూడు వికెట్లు తీయగా.. మ్లబా, డిక్లెర్క్, ట్రయాన్ తలో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. కెప్టెన్ లారా వోల్వార్డ్(98 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 101) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. ఇతర బ్యాటర్లలో డెర్కసెన్(37 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 35) మినహా మరే బ్యాటర్ కూడా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. భారత బౌలర్లలో దీప్తి శర్మ(5/39) ఐదు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించగా.. షెఫాలీ వర్మ(2/36) రెండు వికెట్లు పడగొట్టింది. తెలుగు తేజం శ్రీ చరణి(1/48)కి ఒక వికెట్ దక్కింది. 299 పరుగుల భారీ లక్ష్య చేధనలో సౌతాఫ్రికాకు మెరుగైన ఆరంభం లభించింది. ఓపెనర్లు లారా వోల్వార్డ్, తజ్మిన్ బ్రిట్స్(23) ఆచితూచి ఆడారు. తొలి వికెట్‌కు 51 పరుగులు జోడించిన ఈ జోడీని అమన్ జోత్ కౌర్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో విడదీసింది. కళ్లు చెదిరే త్రో సాయంతో తజ్మిన్ బ్రిట్స్‌ను రనౌట్‌గా పెవిలియన్ చేర్చింది. దాంతో పవర్ ప్లేలో సౌతాఫ్రికా వికెట్ నష్టానికి 52 పరుగులు చేసింది. ఆ వెంటనే హర్మన్‌ప్రీత్ కౌర్ తమ స్పెషలిస్ట్ స్పిన్నర్ శ్రీచరణిని బరిలోకి దించి ఫలితాన్ని రాబట్టింది. బోష్(0)ను శ్రీ చరణి ఎల్బీగా పెవిలియన్ చేర్చింది.ఈ క్రమంలో బ్యాటింగ్‌కు వచ్చిన సునే లూస్(23)తో కలిసి లారా వోల్వార్డ్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. 45 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది. ఓపికగా ఆడిన ఈ జోడీ సింగిల్స్ తీస్తూ స్కోర్ బోర్డును ముందుకు నడిపించింది. ఈ జోడీని విడదీసేందుకు హర్మన్‌ప్రీత్ కౌర్ తెలివిగా షెఫాలీ వర్మను బౌలింగ్‌కు తీసుకొచ్చింది. ఔటాఫ్ సిలబస్‌లో బౌలింగ్ చేసిన షెఫాలీ వర్మ రెండో బంతికే సునే లూస్‌ను రిటర్న్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చింది. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 52 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తన మరుసటి ఓవర్‌లో డేంజరస్ మరిజన్నే కాప్(4)ను కీపర్ క్యాచ్‌గా షెఫాలీ పెవిలియన్ చేర్చింది.అనంతరం సినోలా జఫ్తా కాసేపు పోరాడగా.. దీప్తి శర్మ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చింది. బ్యాటింగ్‌కు డెరెస్కెన్ రాగా.. లారా వోల్వార్డ్ ఆచితూచి ఆడింది. దాంతో 35 బంతులపాటు సౌతాఫ్రికాకు బౌండరీ రాలేదు. ఇదే సమయంలో డెర్కెసన్‌కు రాధా యాదవ్ హై ఫుల్ టాస్‌తో భారీ సిక్సర్ సమర్పించుకుంది. ఇది నో బాల్ కాగా.. ఫ్రీహిట్ అయిన మరుసటి బంతిని కూడా డెర్కెసన్ సిక్సర్ తరలించింది. దాంతో సఫారీ టీమ్‌పై ఒత్తిడి తగ్గింది. ఈ ఇద్దరూ కాసేపు భారత బౌలర్లను ఇబ్బంది పెట్టారు.డెర్కెసన్ ఇచ్చిన ఈజీ క్యాచ్‌ను కూడా దీప్తి శర్మ నేలపాలు చేసింది. మరోవైపు లారా వోల్వార్డ్ 96 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకుంది. ఆ వెంటనే డెర్కెసన్‌ను దీప్తి శర్మ స్టన్నింగ్ యార్కర్‌తో క్లీన్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. దాంతో 6వ వికెట్‌కు నమోదైన 61 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.తన మరుసటి ఓవర్‌లో డేంజరస్ లారా వోల్వార్డ్‌ను పెవిలియన్ చేర్చి విజయాన్ని ఖాయం చేసింది. లారా ఇచ్చిన క్యాచ్‌ను అమన్ జోత్ అద్భుతంగా ఉంది. ఈ క్యాచ్ టోర్నీకే హైలైట్‌గా నిలిచింది. ఆ తర్వాత డిక్లెర్క్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను జెమీమా వదిలేసింది. కానీ ఖాక(1)ను దీప్తి శర్మ అద్భుత త్రో సాయంతో రనౌట్ చేయడంతో సఫారీ టీమ్‌పై ఒత్తిడి పెరిగింది. డీక్లెర్క్(18) కాస్త పోరాడినా.. ఆమెను దీప్తి శర్మ క్యాచ్ ఔట్ చేసి భారత విజయ లాంఛనాన్ని పూర్తి చేసింది.




# ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో ఇసుక దోపిడీ

**అనుమతులు ఒక చోట, ఇసు క తవ్వకాలు మరోచోట**

**జోరుగా టైగర్ జోన్ అటవీప్రాం తంలో నుండి ఇసుకతరలింపు**

**20 ట్రాక్టర్ లు, 2 జెసిబి స్వాధీ నం**

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2, (ప్రజా జ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో ఇసుక దోపిడీ జోరుగా సాగు తోంది. విచ్చలవిడిగా అటవీ ప్రాంతం నుండి ఇసుకను తర లిస్తున్నారు.




తెలంగాణ రాష్ట్రం లో ని ఆదిలాబాద్ జిల్లాలో ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇ సుక తీవ్ర కొరత ఉంది. ఇసుక రవాణా పూర్తిగా నిలిపివేయ డం వల్ల గుత్తే దారులు అక్ర మార్గాలను ఎంచు కుంటున్నా రు. అటవీ ప్రాంతం నుండి పెద్ద మొత్తంలో ఇసుక తవ్వకాలు జరుపుతూ రవాణా చేసుకుం టున్నారు. అధిక ధరలకు విక్ర యించుకుంటూ సొమ్ము చేసు కుంటున్నారు. ఏమాత్రం అను మతులు లేకుండా ఇసుకను పె ద్ద మొత్తంలో తరలిస్తున్నారు. ముఖ్యంగా టైగర్ జోన్ అటవీ ప్రాంతం నుండి పెద్ద మొత్తంలో ఈ ఇసుక అక్రమంగా తరలిపో తోంది. ఇచ్చోడ మండలం సిరి చెల్మ టైగర్ జోన్ అటవీ ప్రాం తంలో ఉన్న వాగులు, వంకల నుంచి ఇసుకను తవ్వుతూ అ క్రమార్కులు పెద్ద మొత్తంలో త రలిస్తున్నారు. ప్రతి రోజు ఒక సిరిచెల్మ టైగర్ జోన్ అటవీ అ రేంజ్ పరిధి నుంచి దాదాపు 40 నుంచి 50 ట్రాక్టర్ల వరకు ఇ సుక తరిలిపోతున్నట్టు తెలు స్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణం కోసం ఇసుక కావాలని గుత్తే దారులు, ఇళ్ల లబ్ధిదారు లు మొర పెట్టుకోగా జిల్లా కలెక్ట ర్ స్పందించి ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణం కోసం స్థానికంగా వన రులను ఎంచుకోవాలని ఎంపీ డీవోలకు ఆదేశాలు జారీ చేశా రు.




ఇవ్వగాగుత్తేదారులు ట్రాక్టర్ యజమానులు పెద్ద ఎ త్తున అక్రమాలకు పాల్పడు తూ అటవీ ప్రాంతం నుంచి ఇ సుకను

ఈ మేరకు ఇచ్చోడ మండ లంలోని బాబ్జిపేట్ గ్రామ సమీ పంలో ఉన్న కడెం వాగు ఇసుక ను పాయింట్ గా చూపించా రు. అక్కడి నుండి ఇందిరమ్మ ఇళ్ళకు తెచ్చుకోవాలని అను మతులు తరలిస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న





వాగుల నుం చి ఇసుకను తవ్వుతూ పెద్ద మొత్తంలో తరలిస్తున్నారు. బయట అధిక ధరలకు విక్ర యిం చుకుంటున్నారు. ఇందిర మ్మ ఇళ్ల కు ఇసుక అతి చౌక ధరల కు ఇవ్వాల్సి ఉండగా అటవీశాఖ అధికారుల కళ్లు గప్పి ఈ ఇసుకను అటవీ ప్రాం తం నుంచి తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలు స్తోంది. ఇందిరమ్మ ఇళ్ల ముసు గులో ఈ అక్రమ దందాకు ఎగ బడుతున్నారు. అటవీశాఖ అ ధికారులు ఈ ఇసుకను అడ్డు కోగా అనుమతి ఉందని ఇంది రమ్మ ఇళ్ల కూపన్లు చూపిస్తు న్నారు. ఇందిరమ్మ ఇళ్ల కు ఇ సుక చూపించింది ఒకచోట అ యితే ఇసుకను తరలించే ది మరోచోటు నుంచి తవ్వుతూ ర వాణా చేసుకుంటున్నారు దా దాపు రూ 10 వేల నుంచి 20 వేల వరకు ఒక్కో ట్రాక్టర్ చొప్పున ఇసుకను బ్లాక్ మార్కె ట్లో విక్రయిస్తున్నారు. ఈ ప్రాం తంలో ఇసుకకు చాలా డిమాం డ్ ఉంది. ఇసుక కొరతను ఆసరాగా చేసుకొని వ్యాపారస్తులు గుర్తుదారులు పెద్ద మొత్తంలో టైగర్ జోన్ అటవీ ప్రాంతం నుంచి నవ్వుతూ ఇందిరమ్మ కూపన్లను చూపిస్తూ బ్లాక్ మార్కెట్లో విక్రయించు కుంటూ ఇది గ్రహించిన అటవీశాఖ అధికారులు తనిఖీలు చేసి అటవీ ప్రాంతం నుంచి తరలి స్తున్న ఇసుక ట్రాక్టర్లను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇచ్చోడ లోని టైగర్ జోన్ అట వీ శాఖ అధికారులు దాదాపు 20 ట్రాక్టర్లను రెండు జెసిబి ల ను తమ కష్టడిలోకి తీసుకొని విచారణ జరుగుతున్నట్లు తె లుస్తోంది.

## రేవంత్ సర్కార్‌పై హైడ్రా అధికారుల కుట్ర

మొదటిపేజీ తరువాయి..

కొంతమంది అధికారులు ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డ పేరు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైడ్రా అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. "ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కొంతమంది హైడ్రా అధికారులు చేస్తున్న కుట్రగా అనుమానం కలుగుతోంది. బీఆర్ఎస్‌కు లాభం చేసేందుకు వారు ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తుంది" అని ఆయన అన్నారు. ఈ అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరును ప్రతిపక్షాలు బలంగా జనంలోకి తీసుకెళ్తున్నాయని జగ్గారెడ్డి అన్నారు. తక్షణమే హైడ్రా చీఫ్ రంగనాథ్ ఈ అధికారులపై దృష్టి సారించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను ఓడించేందుకు కొంతమంది అధికారులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు హైడ్రా దాడుల



గురించి మాట్లాడని కేటీఆర్, ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రోజూ హైడ్రా జపం చేస్తున్నారని విమర్శించారు. హైడ్రా దాడులను బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో ఎక్కువగా ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఈ అంశాన్ని తాను త్వరలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్తానని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. "అటువంటి అధికారుల కుట్రలకు అడ్డుకట్ట వేయాలి. ఆ అధికారులపై కఠిన చర్యలు తీసుకుని, దీనిపై విచారణ కూడా జరపాలి" అని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా పనిచేసే హైడ్రా అధికారుల వల్ల నష్టపోయిన బాధితులు ఎవరైనా ఉంటే, వారిని తాను స్వయంగా వారిని కలిసి సమస్యలను తెలుసుకుంటానని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో మరోసారి వర్షం

హైదరాబాద్‌లో మరోసారి వర్షం కురిసింది. జంటనగరాల్లోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు వాన పడింది. సికింద్రాబాద్, మియాపూర్, కూకట్‌పల్లి, యూసుఫ్‌గూడ, బేగంపేట తదితర ప్రాంతాల్లో వరుణుడు పలకరించాడు. ఒక్కసారిగా కురిసిన వర్షంతో రహదారులన్నీ జలమయంగా మారాయి. మోకాల్లోతున నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఆదివారం కావడం వల్ల రోడ్లపై రద్దీ తక్కువగా ఉన్నప్పటికీ వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. మూడు కిలోమీటర్ల మేర వాహనాలు క్యూ కట్టాయి. వర్షాలకు నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో రైల్వే బ్రిడ్జి కిందకి భారీగా వర్షపు నీరు చేరింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967